జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | గురువారం 3 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక : 231 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from : KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com




## బీఎల్ఓలు ప్రజాస్వామ్యానికి పిల్లర్లు

- మన ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకం
- భారత ఎన్నికల ప్రక్రియ ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైనది
- "భారత ఎన్నికల వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడడం నాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది
- వీరు ఉత్సాహవంతులు, చురుకైనవారు, అలసట ఎరగకుండా పనిచేస్తారు
- భారతదేశంలో ఓటర్ల జాబితాను ఈ బూత్ స్థాయి అధికారులు తయారు చేస్తారు.
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు



ఇది సహాయం కాదు

## నైతిక బాధ్యత వహించాల్సిందే

- భారత్, చైనా, అమెరికా నుంచి పరిహారం డిమాండ్ చేస్తున్న నేపాల్
- భారత్, అమెరికా, చైనా నుంచి వాతావరణ నష్టాలకు పరిహారం కోరుతున్న నేపాల్
- సహాయం కాదు నైతిక, చట్టపరమైన బాధ్యత అని విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు
- వరదల్లో 1000 దాటిన మృతుల సంఖ్య

## గొడ్డలి పార్టీ విపక్షంలోనూ విషం కక్కుతోంది



- '2019లో గొడ్డలి పార్టీ రావడం పోలవరానికి శాపమైంది.
- గలగలా గోదావరి
- బిరబిరా కృష్ణమ్మ పరుగులతో రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తాం
- అందరూ అసూయపడేలా అనకాపల్లి అభివృద్ధి చెంది మరో రంగారెడ్డి అవుతుంది
- రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్రకే వలస వచ్చే విధంగా మారుతుందని వ్యాఖ్య

**అమరావతి**

సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా నమ్ముతానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జలం ఉంటేనే జీవం, జీవితం - నీరు ఉంటేనే సాగు బాగు అని అన్నారు. గంగమ్మ ఉంటేనే పరిశ్రమలు, ఉపాధి- నీరుంటేనే భద్రత, భవిష్యత్ అని చెప్పారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీఎల్ పురం వద్ద చంద్రబాబు రెగ్యులేటర్ ఆన్ చేసి పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. '2019లో గొడ్డలి పార్టీ రావడం పోలవరానికి శాపమైంది. 2024లో కూటమిని గెలిపించి పోలవరానికి శాపవిముక్తి చేశారు. కాంట్రాక్టర్లు సరిగా పని చేయకపోతే జైలులో పెడతానని గట్టిగా చెప్పా. రెండు జీవనదులతో ప్రజలకు మంచి జరగాలనేది నా జీవిత ఆశయం. కాలువలో ప్రవహిస్తున్న - మిగతా3లో



## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

- రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం
- గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు
- సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట

## ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ కీలక బాధ్యతలు

- మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమాలు
- సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా సత్యకుమార్ యాదవ్ నియామకం
- క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను చూడనున్న సత్యకుమార్



## యువతకు ఛాన్స్




- జనసేన యువజన విభాగం 'జై కొట్టు' లోగో ఆవిష్కరణ
- "చెయ్యెత్తి జై కొట్టు" నినాదం మనందరినీ ఎంతో కదిలిస్తుంది
- 'జనసేన పార్టీకి బలం యువత, కార్యకర్తలు.
- రాజకీయాల్లో యువతకు ప్రత్యేక స్థానం కల్పించాలనే యువజన విభాగం ఏర్పాటు చేశామన్న మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి**

యువతరానికి జనసేన జై కొట్టింది. ఆ పార్టీ యువజన విభాగానికి "జైకొట్టు" అని నామకరణం చేసింది. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జై కొట్టు' లోగో పిఠాపురంలో ఆవిష్కరించారు. కేరళలో చికిత్స తీసుకుంటున్న కారణంగా ఈ సభకు రాలేకపోయిన పవన్? కల్యాణ్ శ్రేణులకు ఆడియో సందేశం ఇచ్చారు. రాజకీయాల్లో యువతకు అవకాశాలు కల్పించేందుకే ఈ వేదిక ఏర్పాటు చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "చెయ్యెత్తి జై కొట్టు" నినాదం మనందరినీ ఎంతో కదిలిస్తుందన్నారు. ఆ స్ఫూర్తిని మీకు అందించాలనే అధినేత పవన్ ఈ లోగో పెట్టారని కార్యక్రమంలో పాల్గొన్న వారితో నాదెండ్ల మనోహర్? అన్నారు. - మిగతా3లో



## అయోధ్య ట్రస్టు తొలి సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా

- అయోధ్య రామ మందిర ట్రస్ట్‌కు తొలి సీఈఓగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా
- సీఈఓ నియామకంతో పాటు ట్రస్ట్ పరిపాలనలో మరో కీలక మార్పు
- సీఈఓతో పాటు ముగ్గురు కొత్త ట్రస్టీల నియామకం
- సీఈఓకు విస్తృత అధికారాలు

## ఆరుతడి పంటలకే జలాలు


- తుంగభద్ర డ్యామ్‌కు 'ఎల్‌నినో' దెబ్బ
- కర్ణాటకలో వర్షాభావంతో డ్యామ్‌కు రాని వరద
- 170 టీఎంసీల ప్రవాహానికి బదులు ఈసారి 98 టీఎంసీలే
- తాగునీరు, ఆరుతడి పంటలకే నీరు ఇవ్వాలని ఇరు రాష్ట్రాల నిర్ణయం



**అమరావతి**

వాతావరణ శాస్త్రవేత్తలు ముందు నుంచి హెచ్చరిస్తున్నట్లుగానే 'సూపర్ ఎల్‌నినో' ప్రభావం తుంగభద్ర జలాశయంపై తీవ్రంగా పడింది. కర్ణాటకలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో తుంగ, భద్ర నదుల నుంచి డ్యామ్‌లోకి వరద రావడం లేదు. ఫలితంగా జలాశయం దాదాపు ఎండిపోయిన పరిస్థితికి చేరుకుంది. ఏటా ఈ సమయానికి డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుని క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసేవారు. కానీ ఈ ఏడాది జలాశయం నిండటమే గగనంగా మారింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో తుంగభద్ర డ్యామ్‌కు సాధారణంగా 170 నుంచి 250 టీఎంసీల వరద వస్తుంది. కానీ ఈసారి కేవలం 98 టీఎంసీల ప్రవాహం మాత్రమే నమోదైంది. దీంతో జలాశయం గరిష్ఠ నీటి మట్టానికి చేరుకోలేదు. - మిగతా3లో

# క్యాలెండర్ లో తేధీలు మారవచ్చు!..











**కానీ!.. తెలుగుప్రజలగుండెల్లో రాజన్నముద్ర మారదు!..**

**వై.ఎస్.ఆర్,అభిమానులు!..**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి ప్రతినిధి)**జననం 8:7:1949/ మరణం02/9/2009 వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రెండు తెలుగురాష్ట్రాలప్రజలగుండెల్లో చిరస్థాయిగాచెరగని ముద్ర వేసుకున్నారని, ఇలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారని,చరిత్ర చెపుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16 వ ముఖ్యమంత్రిగా వై.ఎస్,రాజశేఖర్ రెడ్డి, ప్రమాణ స్వీకారం చేశారు.

## హెలికాప్టర్ ప్రమాదంలో మృతి!..

సెప్టెంబర్2న,2009చిత్తూరు జిల్లా పర్యటనకు బయలుదేరగా ఉదయం9:45 నిమిషాలకు హెలికాప్టర్లో సత్సంబంధాలు తెగిపోయాయి.ముఖ్యమంత్రి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా సుమారు 24 గంటల తరువాత ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఆనవాళ్లు లభించాయి. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి,తోసహా మొత్తం5 ఐదుగురు హెలికాప్టర్ ప్రమాదంలోమృత్యువాత పడ్డారు.తమఅభిమాన నాయకులు వై.ఎస్.ఆర్,మరణం జీర్ణించుకోలేక సుమారుగా అప్పటిఉమ్మ డితెలుగు రాష్ట్రాల్లో90మంది వరకు మరణించారని ప్రాథమిక అంచనా వేశారు.వీరిలో చాలామంది గుండెఆగిపోయి మరణించగా కొంతమంది ఆత్మహత్యచేసుకున్నారు.ప్రమాద స్థలం రుద్రకొండ,కర్నూలు, ప్రకాశంజిల్లాల,సరిహద్దుల్లో ఉంది ఆత్మకూరు-వెలుగొండ,సమీపంలోనినల్లమలఅటవీ ప్రాంతంలో ఉంది.హెలికాప్టర్ కూలినప్రాంతంకర్నూలు జిల్లా, ఆత్మకూరునుంచి 10 కిలోమీటర్లదూరంలోని నల్లకాలువ మీదుగా20 కిలోమీటర్ల ధూరంలోని,రుద్రకోడూరు గ్రామానికి దట్టమైన అడవి మార్గం గుండా వెళ్తే ప్రమాద స్థలకి మరో 20 కిలోమీటర్లు ధూరంలో వస్తుంది.

## 1978 లో తొలిసారిగా పులివెందుల నియోజకవర్గం నుంచి ఎన్నిక!..

1978లో తొలిసారిగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసన సభలో అడుగుపెట్టిన వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, మొత్తం6 సార్లు పులివెందుల నుంచి ఎన్నిక కాగా,4 సార్లు కడప లోకసభ కు ఎన్నికై పార్లమెంట్ లో అడుగుపెట్టారు ఆయన పోటీచేసిన ప్రతీఎన్నికల్లో విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలోజనతాపార్టీ ప్రభంజనాన్నితట్టుకొని గెలిచి నిలిసి1978లో,తొలిసారి మంత్రి పదవి పొందారు.ఆతర్వాత ముగ్గురు ముఖ్యమంత్రులుమారినా మూడుమంత్రిమండల్లో స్థానంసాధించి, సరికొత్త ఒరవడికి కేంద్ర భినం దువైనారు. ఆతర్వాత చాలా కాలంగా ఎటువంటి ప్రభుత్వ పదవీ ఆయనకుదక్కక పోవడంవిశేషం.1989-94మద్య ముఖ్యమంత్రిపదవికోసం ప్రయత్నాలుచేసినా ఫలించలేదు 1999లోమళ్లీ, శాసనసభకుఎన్నికైనా ప్రతిపక్ష నేతగా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేశారు.తదుపరి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీగెలుపుకోసం వ్యూహారచనచేశారు.2003లో మంచిఎండల్లో 1460కిలోమీటర్ల పాదయాత్ర చేసివ్యవసాయానికి ఉచితవిద్యుత్ ప్రచారం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, విజయానికి మంచిమార్గాన్ని నిర్దేశించింది.ఆఊపుకాంగ్రెస్ పార్టీకి బాగా కలిచివచ్చింది.2004 ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సుమారు 40 వేలమెజారిటీతో ఘనవిజయంసాధించి చరిత్ర సృష్టించారు.అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు గెలుపొందటంలో, ముఖ్యమంత్రి పీఠం,వై.ఎస్.రాజశేఖర్ రెడ్డికి, అనూహ్యపరిణామాల మధ్యదక్కింది.

## బాల్యంలో విద్యాబ్యాసం!..

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,1949 జులై 8 తారీకున, వై.ఎస్.ఆర్,జిల్లా జమ్ముల మడుగులోని,సి.ఎస్.ఐ,క్యాప్బెల్ మిషన్ ఆసుపత్రిలో పురుడు పోసుకున్నారు. తల్లిదండ్రులు జయమ్మ రాజారెడ్డి,వై. ఎస్.ఆర్, తండ్రి బళ్ళారిలో కాంట్రాక్టర్ గా పని చేస్తుండటం వల్ల రాజశేఖర్ రెడ్డి, పాఠశాల చదువుమొత్తం బళ్ళారిలోనే సెయింట్స్ జాన్స్ పాఠశాలలో జరిగింది. ఆతర్వాత విజయవాడలోని "లయోలా" కళాశాలలో చేరారు.1972 సంత్సరం,గుల్బర్గా విశ్వవిద్యాలయం నుంచి వైద్య నిపుణులుగా,పట్టా తీసుకున్నారు. గుల్బర్గాలోని మహాదేవప్పరాంపురే వైద్య కళాశాలలో వైద్య వృత్తిని అభ్యషిస్తుండగానే,అదేకళాశాల నుంచివిద్యార్థి సంఘానికి అధ్యక్షులుగా వ్యవహారించారు.

## శ్రీవెంకటేశ్వరవైద్య కళాశాల!..

శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల నుండి (ఎస్.వి.ఆర్.ఆర్) తిరుపతి నుంచి హౌస్ సర్జన్ గా పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచేరాజకీయాలుపై ఆకర్షిం పపడ్డ,వై.ఎస్,రాజశేఖర్ రెడ్డి, ఎస్.వి. ఆర్.ఆర్, కళాశాలలో పనిచేస్తుండగానే అక్కడ హోస్ సర్జన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కొన్ని రోజులుగా జమ్మలమడుగు లోని,సి.ఎస్.ఐ, క్యాప్ బెల్, ఆసుపత్రిలో వైద్యాధి కారిగా, విధులు నిర్వహించారు. ఆతర్వాత1972 సంత్సరంలో పులివెందుల లో తన తండ్రిగారైన వై.ఎస్, రాజారెడ్డి,పేరుతో కట్టించిన 72 పడకల ఆసుపత్రిలో వైద్యులుగా విధుల్లో ఉన్నారు.ఆవైద్యశాల ఇప్పటికే వైద్యసేవలు అందిస్తూనే ఉంది. వై.ఎస్.ఆర్,కుటుంబం ఒక పాలిటెక్నిక్ కళాశాల,ఒక డిగ్రీ కళాశాల కూడా నెలకొల్పారు.ప్రస్తుతం వాటిని "లయోలా"సంస్థకు అప్పగించారు.పులివెందుల దగ్గరలోఉన్నసింహాద్రిపురంలో ఉన్న కళాశాలను మాత్రం ఇప్పటికీ వై.ఎస్.ఆర్,కుటుంబమే నిర్వహిస్తుంది.ఏది ఏమైనా ఇక్కడ వరరామచంద్రాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఒక దశలో ఏకఛత్రాధిపత్యంగా చలామణి చేసింది.అప్పుడు కె.వి రమణ,(కడుపు వెంకట రమణ)మామిడి రమణ,కోలా బాబురావు, వీర్ల వెంకటేశ్వర్లు,ముత్యాల ఆదినారాయణ,రేవు వెంకటేశ్వరరావు,పేరాబత్తుల దుర్గారావు,గుపనపల్లి రాజులు, మాదాల వెంకన్న, తాళ్లపల్లి రమేష్ గౌడ్,మాచర్ల గంగులు (గంగయ్య)పెట్టా భద్ర రావు,ధర్మ రాజులురెడ్డి,మామిడి రాజు, ఇంకాఎంతోమంది రాజశేఖర్ రెడ్డి,సహచర వర్గం ఉండేవారు.అప్పటి రాజకీయాల్లో కక్షసాధింపు రాజకీయాలు లేవు.అంతా సాఫీగా ఉండేవి.వరరామచంద్రాపురం నుండి హేమాహేమీలు ఉన్నారు.ముర్ల ఎర్రయ్యరెడ్డి శాసనసభ్యులుగా చేశారు. కుంజా బొజ్జి,3 పర్యాయాలు కమ్యూనిస్టు,పార్టీ సి.పి.ఎం, ఎమ్మెల్యేగా పనిచేసి,ఎంతో అభివృద్ధి చేశారు.సున్నం రాజయ్య, మూడు పర్యాయాలు పనిచేసి ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు, త్రాగునీరు, ప్రభుత్వంవైద్య శాలలు ఏర్పాటులో ముఖ్య భూమికపోషించారు.విద్యాభివృద్ధికి ఆశ్రమపా ఠశాలను నెలకొల్పిఏజెన్సీకి విద్యాభివృద్ధికి,తోడ్పాటు అందించారు.కుంజా సత్యవతి,కూడాఈప్రాంత నివాశి కావడం విశేషం.కె.వి రమణకు,దీటుగా రాజకీయాలు నెరపిన సమాంతర వ్యవహారాలు నడిపిన పంకు శ్రీరాంమూర్తి,సరికొత్త రికార్డ్ చేసి ధీటుగా నిలిచారు.కారం శిరమయ్య,పూనెం సత్యనారాయణ, ఇది ఒకశకం. ఏదిఏమైనా అప్పటిరాజకీయాలువేరు ప్రస్తుత రాజకీయాలువేరు. ఏదిచేసినా కుళ్లుకుతంత్రాలు లేకుండా ఎవరి రాజకీయాలు వారు చేశారు.ఇప్పుడు పరిస్థితులువేరు అంచనాలకు దొరికేపరిస్థితిలేదు.దొరికినా దొంగే దొంగఅనే చందంగా ఉన్నాయి. రాజకీయాలు. డబ్బుతో రాజకీయాలు నడుస్తున్న ప్రస్తుతపరిస్థితుల్లో నిజాయితీ పరులకు కష్టకాలంగా రాజకీయాలు మారాయని చెప్పొచ్చు.పనిచేసేవాళ్లను పక్కన పెట్టే రోజులు.ప్రజాధారణ ఉన్నవాళ్ళను పక్కకునెట్టే పరిస్థితులు చూస్తున్నాం.పార్టీ ఏదైనాపరిస్థితిఇదే?నేడు వై.ఎస్.ఆర్,వర్ధంతి సందర్భంగా మీకోసం ఈవ్యాసం.

# దువ్వూరు లో...ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు



**దువ్వూరు, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను దువ్వూరు మండల వైస్సార్సీపీ అధ్యక్షులు ఇరంగం రెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో దువ్వూరు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు.పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో వైఎస్సార్ పనిచేశారని కొనియాడారు.ముఖ్యంగా రైతుల సంక్షేమానికి వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలు ఎంతో ప్రాధాన్యతగలిగినవి అని అన్నారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ వంటి పథకాలను తీసుకురావడంతో పాటు విద్య, వ్యవసాయం, సాగునీరు, పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.వైఎస్సార్ మరణించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఆయన యన అందించిన సేవలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి, మంచలా రాజ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఓబుల్ రెడ్డి,లక్ష్మి రెడ్డి, కొట్టె మురళీ, చిరాకి బాషా, కొండారెడ్డి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**జనసేన నాయకులు బుద్ధా నాగభూషణ, నిమ్మనపల్లి పవన్ కుమార్, మన్సూర్ అలీ ఖాన్, సతీష్ రాయల్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు 101 కొబ్బరికాయలతో మొక్కులు**





**రాయచోటి సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాయచోటిలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు జనసేన నాయకులు బుద్ధా నాగభూషణ, నిమ్మనపల్లి పవన్ కుమార్, మన్సూర్ అలీ ఖాన్, సతీష్ రాయల్ తో పాటు కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రత్యేక పూజలు, భారీ బైక్ ర్యాలీ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుతూ 101 కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించారు.అనంతరం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుంచి బస్టాండ్ సమీపంలోని ఎన్జీవో హోమ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అక్కడ జన్మదిన కేక్‌ను ఘనంగా కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జయరాం చిన్నారి, రాఘవ, నవీన్ తో పాటు రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వై ఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



**బనగానపల్లె సెప్టెంబర్ =02 ప్రజాజ్యోతి** స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా బనగానపల్లె పట్టణం పెట్రోల్ బంక్ కూడలి వద్ద మహానేత స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు అత్తర్ జాహిద్ హుస్సేన్,అబ్దుల్ ఫైజ్,సన్నల జనార్ధన్ రెడ్డి,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవి రెడ్డి,బండి బ్రహ్మానంద రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, తోట బుచ్చిరెడ్డి,అన్నవరం పార్థసారధి రెడ్డి,కునుకుంట్ల హరి, చౌదయ్య,గౌండా వలి,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, అలిసేన్,దేవుడు,గౌండా నాగరాజు, సాదక్ హుస్సేన్,మోయిన్,కంపమల్ల వెంకటేశ్వర రెడ్డి,గౌస్ పీర్,పెద్దన్న,సెల్ పాయింట్ వలి,మెకానిక్ అబెద్, హైదర్, మద్దయ్య, గౌండా కంబగిరి ,గడ్డం అమీర్,కార్పెంటర్ చాంద్ బాషా, అంజాద్,మహమ్మద్ హుస్సేన్,శివవరం మధు, తమ్మడపల్లె మధు,రైస్ మిల్లు సుబ్బారెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం కాటసాని రామిరెడ్డి మాట్లాడుతు ప్రజల కోసం పరితపించిన నాయకుడు పేదల గుండెల్లో కొలువైన మహానేత రైతుల సంక్షేమం కోసంపేదల అభ్యున్నతి కోసంప్రతి కుటుంబాల్లో చిరునవ్వు కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని ఆయన కొనియాడారు.

# ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి వేడుకలు



**నంద్యాల (అవుకు )=02 ప్రజాజ్వతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి, పేద ప్రజల మరియు రైతుల పక్షపాతి, మహానేత డా.. వై యస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ రోజు (02-09-2026) నంద్యాల జిల్లా అవుకు గ్రామం కోయిలకుంట్ల రోడ్ అంబేడ్కర్ నగర్ లోని వై యస్ ఆర్ విగ్రహానికి వై యస్ ఆర్ మరియు చల్లా అభిమానులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వై యస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి వై యస్ ఆర్ సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వై యస్ ఆర్ సీపీ యువ నాయకులు చల్లా సాయి చరణ్ రెడ్డి అనంతరం డా.. వై యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదప్రజలకు, రైతులకు, విద్యార్థినీ విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు, అవ్వా తాతలకు, వితంతువులకు, వికలాంగులకు ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది.

# ఫిష్ పాండ్ పనులను పరిశీలించిన - ఎంపీడీవో జవహర్ బాబు



**దువ్వూరు, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** వి.బి.జి రామ్ జి పథకం కింద దువ్వూరు చెరువులో ఫిష్ పాండ్ జరుగుతున్న పనులను బుధవారం ఎంపీడీవో జవహర్ బాబు పరిశీలించారు. జరిగినది.గ్రామ కూలీలతో మాట్లాడారు,కొలతల ప్రకారం పని చేసుకుంటే 312/- వస్తుందని ,అదేవిధంగా ప్రతి వ్యక్తి పనికి వచ్చినప్పుడు ఒక సారి వెళ్లేటప్పుడు మరో సారి నాలుగు గంటల వ్యవధిలో కచ్చితంగా ఫోటోలు తీయించుకోవాలని కోరారు.ఎల్ నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ప్రతి ఒక్కరు వి.బి.జి రామ్ జి రామ్ కింద పనులు చేసుకోవాలి అని సూచించారు.

# గృహ ప్రవేశ కార్యక్రామానికి

**ఆజరైన కాటసాని రామిరెడ్డి**



**నంద్యాల అవుకు:సెప్టెంబర్ =02 ప్రజాజ్యోతి** అవుకు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు వల్లపురెడ్డి సూర్యనారాయణ రెడ్డి గారి ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.

# బడుగుల ఆశాజ్యోతి!..







**బలహీనవర్గాల ఆదర్శమూర్తి!..స్వర్గీయ వై.ఎస్,రాజశేఖర్ రెడ్డి!..**

**మండలకన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు!..జిల్లాఅధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ!.. మాజీ సర్పంచ్ పిట్టా రామారావు!..**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి ప్రతినిధి)** బడుగుల ఆశాజ్యోతి,బలహీనవర్గాల ఆదర్శమూర్తి,స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,సేవలు అద్భుతమైనవని ఆయన లేనిలో టు ఎవ్వరు తీర్చలేని దని,వై కా.పా,మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, స్పష్టంచేశారు.బుధవారం,వరరామచంద్రాపురం,మండలంలోవై .ఎస్.ఆర్,వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ మాధిరెడ్డి సత్తిబాబు, జిల్లానాయకులు,చిక్కాల బాలకృష్ణ,(బాలు)మాజీ సర్పంచ్ పిట్టా రామారావు,మాట్లాడుతూ,వై.ఎస్.ఆర్,నిజమైన నివాళిఅంటే రాబోవు స్థానికఎన్నికల్లో,2029అసెంబ్లీ ఎన్నికల్లో, వై.సి.పి, అధికారం లోకి తీసుకు వస్తే అదే నిజమైన నివాళ్ళునివా రన్నారు వై.ఎస్.ఆర్, ఆశయాలుసాదించాలంటే పేదవాడికి న్యాయం జరగాలంటే మళ్ళీ వైసీపీ అధికారంలోకి రావాలని, వారుపిలు పునిచ్చారు.సెప్టెంబర్ 2 తారీకుని దివంగత మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి,వర్ధంతి కార్యక్రమలను ప్రతీ గ్రామంలో నిర్వహించామని సూచించారు. మండలకమిటీఆధ్వర్యంలో రేఖపల్లిలో గల, వై. ఎస్,రాజశేఖరరెడ్డి, విగ్రహానికి పూలమాలలువేసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నిర్వహించడం జరిగినదనివి వరిం చారు.అనంతరం చినమ్మట ్టపల్లి,పంచాయతీ పరిధిలోని చింతరేవుపల్లి, రామవరం, గ్రామపంచాయతీ పరిధిలోని సోములగూడెం, గ్రామాలలో కార్యకర్తలుఏ ర్పాటుచేసిన సమావేశాలలో నాయకులు పాల్గొని,ఘనంగా నివాళులర్పించారు. వై.ఎస్. ఆర్,పేరు చెబితే సంక్షేమం, అభివృద్ధి, గుర్తుకు వస్తున్నాయని, గుర్తుచేసు కున్నారు. బడుగుబలహీ నవర్గాలవారికీ రాజశేఖరరెండ్డి,ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడుఎన లేనిసేవలు చేసారని, అభివృద్ధి పథకాల పేరుచెబితేగు ర్తుకువచ్చేది వై.ఎస్.ఆర్, అనిపేర్కొ న్నారు. వై.ఎస్.ఆర్, అడుగుజాడల్లోవారితనయుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,నడుస్తున్నారని, వై.ఎస్.ఆర్, ఆశయా లుసాదించాలంటే,మళ్లీపేదవాడుకి న్యాయంజరగాలంటే మళ్ళీ వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చితీరాల్సిందేనని, వారుపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోఆర్.టి.ఐ,జిల్లా విభాగం అధ్యక్షులుబొడ్డుసత్యనారాయణ,జిల్లాఅధికారప్రతినిధి,మాజీ మండల కన్వీనర్ వైస్ మండల పెసిడెంట్, లుఎం.పీ. టీ.సీ, సభ్యులు అనుబంధసంఘాలఅధ్యక్షులు,పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టిలో ఘనంగా మహానేత వైఎస్ఆర్ 17వ వర్ధంతి







**మెలియా పుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి సెప్టెంబరు 02** :మెలియాపుట్టి మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, పాతపట్నం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే లిశ్రీమతి రెడ్డి శాంతి లి హాజరయ్యారు. మండల నాయకులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వయంగా వడ్డించారు. నిరుపేద వృద్ధులకు బట్టలు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బూత్ కన్వీనర్లు, యూత్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.. పలు సేవా కార్యక్రమాలతో సందడి





**ఆలమూరు సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి):** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తపేటలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు, యువ నాయకుడు బండారు సంజీవ్ పాల్గొన్నారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానుల సమక్షంలో బండారు సంజీవ్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరం, కంటి వైద్య శిబిరాల్లో బండారు సంజీవ్ పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షించారు. ప్రజా సేవ, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని అన్నారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహకారాన్ని సంజీవ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. నియోజకవర్గంలో ఎంతో ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రావులపాలెం--వాడపల్లి ఏటికొట్టు రహదారి అభివృద్ధికి సుమారు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని పలు రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన ఏ సమస్యనైనా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు, దాని పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని సంజీవ్ తెలిపారు. పవన్ కళ్యాణ్ సహకారంతో కొత్తపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

**దివంగత నేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి**

**రాజన్న సంక్షేమ పాలన చిరస్మరణీయం**

**వైఎస్సార్‌సీపీ నాయకులు**



**చోడవరం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎటపాక మండల వైయస్సార్పీ నాయకులు**

**ఎటపాక, సెప్టెంబరు 2 (ప్రజాజ్యోతి):** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఎటపాక మండల పరిధిలోని చోడవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ... డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి రాజన్న చేసిన కృషి మరువలేనిదని, ఆయన అకాల మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. కూటమి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భవిష్యత్తులో తిరిగి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపీటీసీ, మండల సామాజిక మాధ్యమాల విభాగం అధ్యక్షుడు గొంగడి వెంకటరామిరెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు తోట శశికుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల దయాకర్ పాల్గొన్నారు. వీరితో పాటు మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, మండల కార్యదర్శి ముక్కు కల్పన, రైతు విభాగం అధ్యక్షుడు ధారా రమేష్, నాయకులు ఎలమొలు రమేష్, ఘంటసాల రవి, చల్లమణి, పేరాల మోహన్‌రావు, పోడియం నాగేశ్వరరావు, సోడే నాగేశ్వరరావు, పేరాల సత్యనారాయణ, బుద్ధుల లక్ష్మయ్య, బుద్ధుల ప్రవీణ్, సోయం రాంబాబు, సోడే బాబు, గుండి కృష్ణ, ఇర్ప నాగేశ్వరరావు, గుండి కోటేశ్వరరావు, తెల్లం నవీన్‌బాబు, కురసం రాజశేఖర్, కురసం రాంబాబు, ఊకె మహేష్‌బాబు, కర్రీ వెంకన్న, పేరాల గోపన్న, చుట్ట అప్పల్‌రెడ్డి, మారాసు నాగేశ్వరరావు, వీరయ్య, సోడే విష్ణు, పోడియం నాగరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బుక్కాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మెగా వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు**

**చెంచు గిరిజన మహిళలకు చీర, సారే**



**నంద్యాల మహానంది:సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజా డల్లో నడుస్తూ పేదలకు సహాయ, సహకా రాలు అందించేందుకు జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని శ్రీశైలం నియోజకవర్గం నేతలు కుంచపు వరప్రసాద్, కుంచపు శ్రీనివాసులు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మహానంది మండలం బుక్కాపురం గ్రామం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ముందుగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం నంద్యాల పట్టణానికి చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులైన డాక్టర్ల ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. తర్వాత మహానంది మండల జనసేన నాయకులతో పాటు యువకులు తమవంతు బాధ్యతగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు కుంచపు వరప్రసాద్, కుంచపు శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలు కాపాడవచ్చన్నారు నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 50 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. చెంచు, గిరిజన మహిళలకు శ్రావణమాసం పురస్కరించుకుని చీర, సారే అందించి ఆడపడుచులను గౌరవించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, తమ అభిమాన నేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు




**బనగానపల్లె :సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవం సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు భాస్కర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసైనికులతో కలిసి కేక్ కట్ చేసి ఉప ముఖ్యమంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన దాతలను అభినందించారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**యాగంటి ఆలయంలో ప్రత్యేక పూజలు**



**బనగానపల్లె:సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బనగాన పల్లి మండలం పాతపాడు గ్రామం లో జనసేన నాయకులు దొడియం గుర్రప్ప ఆధ్వర్యంలో నిర్వహిం చారు. జనసేన నాయ కులు , షేక్షావలి, మెగా యూత్ ఫోర్స్ నియోజకవర్గ కో కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో కోవెలకుంట్ల నుండి బనగానపల్లె మీదుగా యాగంటికీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యాగంటి ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి.ఇందిరమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దొడియం గురప్ప, ప్రసాద్, నాగ ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కోవెలకుంట్ల చెన్న కిట్టు, బోధనం ఓబులేసు, ఇమామ్, నీలి రమేష్, ప్రభాకర్, పోతుల మురళి,చంద్రశేఖర్, కులాయి,హుస్సేన్, జస్వంత్ రెడ్డి, సంజీవ,శ్రీను, ఆంజనేయులు,పేరూరు గురప్ప,రమేష్, విజయ్, వికాస్, అనిల్ మరియు పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# జోహార్ వై ఎస్సార్ అనే నినాదంతో కేకలు పెట్టి ఘన నివాళులు తంబల్ల మహేశ్వరయ్య కంపమల్ల




**కోవెలకుంట్ల:సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** పేదవాడి ఆకలి... రైతన్న కష్టం... సామాన్యుడి బాధను తన బాధగా భావించిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజానేత వైఎస్సార్. భౌతికంగా మన మధ్య లేకపోయినా... ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారు. మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

# వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ - సేవా కార్యక్రమాలు

**వైఎస్సార్ విగ్రహానికి కోన రఘుపతి నివాళి**

**ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ**

**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బాపట్ల వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాపట్ల ప్రభుత్వ ఏరియా వైద్యశాలను సందర్శించిన కోన రఘుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచే శారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు వైద్యం, విద్య, రైతు సంక్షేమ రంగాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పేదల పట్ల వైఎస్సార్ చూపిన ఆప్యా యత, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశా యని పేర్కొన్నారు. వైఎస్సార్ సేవా స్ఫూర్తిని కొనసా గిస్తూ ప్రజ లకు అండగా నిల వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు.



# డిగ్రీ విద్యార్థుల బకాయిల విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మౌనం

**పోడూరు. ప్రజాజ్యోతి. సెప్టెంబర్ 2.** డిగ్రీ విద్యార్థులకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన పెండింగ్ బకాయిల విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియటంలేదని బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు గ్రహీత విద్యార్థి నాయకురాలు కె. యామిని దేవి శ్రీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన కీలకమైన సమస్యలపై ముఖ్యమంత్రి పర్యటనలో కనీసం స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. మంగళవారం నర్సాపురం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం తీవ్రంగా నిరాశ కలిగిస్తోందని యామిని దేవి శ్రీ అన్నారు. డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు ఇతర విద్యా బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో అనేక మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా నర్సాపురం ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు బొమ్మిడి నాయకర్, నిమ్మల రామానాయుడు విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, బకాయిల విడుదలకు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థి నాయకు రాలిగా చురుకుగా పాల్గొంటూ బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు అందు కున్న తనకు ముఖ్యమంత్రి పర్యటన కార్యక్ర మానికి ఆహ్వానిం చకపోవడం పట్ల యామిని దేవి శ్రీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను, ముఖ్యంగా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనుకున్న తన లాంటి వారికీ ముఖ్యమంత్రి సభలో పాల్గొనే అవకాశం ఇవ్వకపోవటం బాధాకరమన్నారు. డిగ్రీ విద్యార్థులకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన అన్ని పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆమె కోరారు. .ముఖ్యమంత్రి పర్యటనలలో విద్యార్థుల ప్రతినిధులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని. యామిని దేవి శ్రీ డిమాండ్ చేశారు.




# బాపట్లలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సీల్ రోడ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు జనసేన శ్రేణుల ర్యాలీ**

**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బాపట్లలో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీల్ రోడ్ సెంటర్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ వరకు జనసేన శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలతో ఉత్సాహంగా సాగిన ర్యాలీ అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారని పేర్కొన్నారు. జన సేన సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉంద న్నారు. నాయకులు, జనసై నికులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపు నిచ్చారు. బాప ట్ల నియోజకవర్గ ప్రజల తరఫున పవన్ కళ్యాణ్‌కు హృదయపూ ర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో గ్రామ, మండల స్థాయి పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, నామినే టెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, జనసేన కార్యకర్తలు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొ న్నారు.





# గొల్లగుప్ప ఘటనపై సీఎం, డిప్యూటీ సీఎం ఆరా..బాధితులకు మెరుగైన వైద్యం

**గొల్లగుప్ప బాధితులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

**ఆసుపత్రికి చేరుకుని వైద్య సేవలపై సమీక్ష**

**పరిస్థితి పూర్తిగా అదుపులోనే.. ఎవరూ ఆందోళన చెందొద్దు**

**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో 52 మంది చికిత్స**

**క్షేత్రస్థాయిలో మూడు ప్రత్యేక వైద్య బృందాలు..**

**చిన్నారులపై ప్రత్యేక నిఘా**

**ఎటపాక, సెప్టెంబరు 2 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో మలేరియా నివారణకు ఇచ్చిన క్లోరోక్విన్ ఫాస్ఫేట్ మాత్రలు తీసుకున్న అనంతరం పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఘటనపై ఆరా తీసి బాధితులకు అందుతున్న వైద్య సేవలు, వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా అదుపులోనే ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్ తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు.

**ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ దినేష్‌కుమార్**

బుధవారం ఉదయమే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ కె. దినేష్‌కుమార్ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వైద్యులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి బాధితుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**ఆసుపత్రిలో 52 మంది బాధితులు**

ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా లక్ష్మీపురం పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న 23 మందిని సైతం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారులు, పెద్దలు కలిపి మొత్తం 52 మంది అక్కడ చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. జీపీఎస్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఏడేళ్ల చిన్నారి మడివి జమున అస్వస్థతతో మృతి చెందడం అత్యంత బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. మిగిలిన బాధితులు అందుతున్న చికిత్సతో క్రమంగా కోలుకుంటున్నారని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు.

**యుద్ధప్రాతిపదికన ప్రత్యేక వైద్య శిబిరాలు**

గొల్లగుప్ప గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయి అధికారులతో పాటు కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాల నుంచి వచ్చిన మూడు ప్రత్యేక వైద్య బృందాలు గ్రామంలోనే మకాం వేసి వైద్య సేవలు అందిస్తున్నాయి. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు ముగ్గురు పీడియాట్రిషియన్లను అందుబాటులో ఉంచారు. ఎవరికైనా అస్వస్థత లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక చికిత్స అందించి, అవసరమైతే ఆసుపత్రికి తరలించేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ పర్యటనలో చింతూరు ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ శుభం నొక్వల్‌తో పాటు స్థానిక వైద్యాధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి వైద్య సేవలను పరిశీలిస్తున్న కలెక్టర్ కె. దినేష్ కుమార్**

వెంట చింతూరు ఐటీడీఏ పీవో/సబ్ కలెక్టర్ శుభం నొక్వల్, వైద్యాధికారులు, ఇతర అధికారులు

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి నాయకుడు వైయస్సార్



**ప్రజా జ్యోతి, చెన్నూరు, సెప్టెంబర్ 2** తెలుగు ప్రజల గుండెలో స్థిరాస్థాయిగా నిలిచే నాయకుడు దిగువంత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అభిమానులు, నాయకులు కొనియాడారు. బుధవారం రెండో తేదీ ఆయన 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు చి ర్ల సురేష్ యాదవ్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మాట్లాడుతూ ఆయన పదవీకాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని వాటిలో ముఖ్యంగా కొన్ని ఆరోగ్యశ్రీ, విద్యార్థులు ఫీజు రివేజ్మెంట్, అక్క గృహాలు, కిలో రూపాయి బియ్యము 108 వాహనము అనేక సంక్షేమ పథకాల వలన ప్రజల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయాడని వారున్నారు తుంగ చంద్ర యాదవ్, నాగిరెడ్డి, కార్తీకు, ఉమామహేశ్వర్ రెడ్డి, టి ఎన్ చంద్ర రెడ్డి టి ఎన్ కుమార్ రెడ్డి, దాదిరెడ్డి భాగ్యమ్మ, శ్రీనివాసరాజు, సంపూర్ణ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో ఘనంగా మహానేత,దివంగత సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి.



**ఆలమూరు సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి):** డాక్టర్ వైఎస్సార్ 17 వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రం ఆలమూరు గ్రామంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న మహానేత ,దివంగత సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతు డాక్టర్ వైఎస్ఆర్ పేదలు,రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా సేవకు అంకితమైన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన సేవలు,సంక్షేమ పథకాలు ఎప్పటికీ స్మరణీయమే అని, ఆయన పాలనలో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సాగునీరు, పేదల సంక్షేమం, గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. పేదలకు వైద్య సేవలను అందించేందుకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు వంటి కార్యక్రమాలు ఆయన పాలనతో విస్తృతంగా అనుసంధానిం చబడ్డాయని, పేదల గృహ నిర్మాణానికి ఇందిరమ్మ కార్యక్రమం కూడా ఆయన ప్రభుత్వ కాలంలో కీలకంగా సాగిందని డాక్టర్ చల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం,ఎలుగుబంట్ల ఋూరయ్య,శ్రీపతి వీర్రాజు వెత్సా శ్రీనివాస్, ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,నాయుడు ప్రసాద్,పాకా శ్రీను (పాస్టర్), పాకా దుర్గ ప్రసాద్,కుర్మా మమ్మీ, కుర్మా నాని,గూటం మేరీ, గంధం కామేశ్వరి, నేతల అశోక్, కొపనాతి శ్రీరామ్మూర్తి, గేదెల శ్రీను, సత్తి సత్యనారాయణ, రామకృష్ణ, గంగుల రామ్ ప్రసాద్,అయినవిల్లి సూర్యనారాయణ,పితాని మాలశ్రీ,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్య బాధితులకు కారుణ్య ట్రస్ట్ నిత్యావసర సరుకుల పంపిణీ.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 2.** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు సేవా కార్యక్రమాలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువులో బుధవారం అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనుమంట్ర మండలంలోని పెనుమంట్ర, పోలమూరు, బ్రాహ్మణ చెరువు గ్రామాలకు చెందిన 120 మంది అంగవైకల్య బాధితులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున నగదుతో పాటు నిత్యావసర సరుకులను కారుణ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా తుంగ నాగేశ్వరరావుమాట్లాడుతూఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారికి ఈ సాయం కొంత ఊరటనిస్తుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో అంగవైకల్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారు ఎక్కడ ఉన్నా వారి సమస్యను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే కారుణ్య ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని, మానవత్వంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కాండ్రేగుల త్రిమూర్తులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 5 వేలదేవాలయాలు

# నిర్మాణాన్నిత్వరగా పూర్తిచేయాలి సీ ఎం చంద్ర బాబు నాయుడు

**నంద్యాల:సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు టీటీడీ, దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాలను త్వరితగతిన ఖరారు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. హైందవ ధర్మాన్ని, ఆధ్యాత్మికతను ప్రోత్సహించేలా టీటీడీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల నిర్మాణం, టీటీడీ ఆధ్వర్యంలోని ధార్మిక, విద్య, వైద్య సేవలపై క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 161 నియోజకవర్గాల నుంచి 4,192 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర వివరించారు. ఇప్పటికే 967 ఆలయాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, మత్స్యకార ప్రాంతాలు, బలహీన వర్గాల కాలనీలతో పాటు సాధారణ ప్రాంతాల్లోనూ ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఇందుకోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్ర దింపులు జరపాలని చెప్పారు. మారిషస్ వంటి దేశాలు కూడా శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని కోరుకుం టున్నాయని, భవిష్య త్తులో శ్రీవారి ఆలయాలు హిందు వులకు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మారేలా కార్యక్ర మాలను రూ పొందించాలని సూచిం చారు. తిరుమలతో పాటు దిగు వన ఉన్న తిరుపతిని సంపూర్ణ దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దా లని సీఎం సూచించారు. ఈ సమీక్షకు వర్చువల్ గా దేవాదా యశాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదా యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# అంగన్‌వాడీ కొలువులకు నోటిఫికేషన్

**కార్యకర్తలు 3,ఆయాలు 52 పోస్టులు**

**నంద్యాల జిల్లాలో ఆరు మున్సిపల్ ప్రాజెక్టుల పరిధిలో భర్తీకి చర్యలు**

**సెప్టెంబరు 5 నుంచి 18 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**నంద్యాల:సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా అంగన్‌వాడీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ మహిళలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది.నంద్యాల జిల్లాలోని ఆరు మున్సిపల్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 3 అంగన్‌వాడీ కార్యకర్తలు,52 అంగన్‌వాడీ ఆయాల పోస్టులు..మొత్తం 55 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.2026 జూలై 1 నాటికి 21 సంవత్సరాలు నిండి,35 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి.అభ్యర్థి సంబంధిత అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని స్థానిక నివాసి అయి ఉండాలని నిబంధనల్లో పేర్కొన్నారు.ఆయా పోస్టులకు కూడా స్థానిక నివాసితులకే అవకాశం కల్పించారు. ఎస్సీ,ఎస్టీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలకు సంబంధించి నోటిఫికేషన్‌లో ప్రత్యేక నిబంధనలు పొందుపరిచారు.అర్హత,వయస్సు తదితర అంశాలను పరిశీలించిన అనంతరం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. వితంతు అభ్యర్థులు భర్త మరణ ధ్రువీకరణ పత్రాన్ని,18 ఏళ్లలో పు పిల్లలు ఉన్నట్లయితే వారి జనన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. వికలాంగ అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలని సూచించారు. దరఖా స్తుతో పాటు విద్యార్హత ధ్రువీ కరణ పత్రాలు,మార్కుల జాబితా, టీసీ, వయస్సు//పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం,కుల ధ్రువీ కరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,రేషన్ కార్డు తదితర పత్రాలను జత చేయాలి.నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా అవసరమైన పత్రాల జిరాక్స్ కాపీలపై స్వయ ధ్రువీకరణ (సెల్ఫ్ అటెస్టేషన్) చేయాలని అధికారులు సూచించారు! సెప్టెంబరు 5,2026 ఉదయం 10.30 గంటల నుంచి సెప్టెంబరు 18,2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.అభ్యర్థులు సంబంధిత సీడీపీఓ (చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్) కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి.గడువు ముగిసిన అనంతరం వచ్చిన దరఖా స్తులను స్వీకరించబోమని అధికారులు స్పష్టం చేశారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు పోషకాహారం,ప్రీ-స్కూల్ విద్య,ఆరోగ్య అవగాహన వంటి సేవలు అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయి.మహిళలు,చిన్నారుల సంక్షేమ కార్యక్రమాల అమలులోనూ వీటి పాత్ర ముఖ్యమైనది.దీంతో ఈ పోస్టుల భర్తీపై అభ్యర్థుల్లో ఆసక్తి నెలకొంది. 55 పోస్టులు..ఒక్క అవకాశం..గడువు మిస్ కాకుండా దరఖాస్తు చేసుకో వాలని అధికారులు సూచి స్తున్నారు




## హంద్రీనీవా తూము ద్వారా ఎప్పటి లాగానే పాత కొచ్చేరువుకు వైటి చెరువుకు హంద్రీనీవా నీరు వెంటనే ఇవ్వాలి: సిపిఎం

**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** కొండాపురం దగ్గర ఉన్న హంద్రీనీవా తూము ద్వారా ఎప్పటి లాగానే పాత కొత్తచెరువు, వైటి చెరువుకు హంద్రీనీవా నీరు వెంటనే ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలం లోని పాత కొత్త చెరువు, వైటీ చెరువు లను ఆ గ్రామ రైతులతో కలిసి సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలతో అతివృష్టి, అనావృష్టితో అల్లాడుతున్న అనంత పురం జిల్లాలోని గుంతకల్లు మండలం ఒకటి ఈ సంవత్సరం కూడా వర్షాలు లేక రైతులు వ్యవసాయా నికి దూరంగా ఉండి చేను లు బీడు పెట్టుకొని ఉన్న పరిస్థితి కనిపిస్తా ఉంది. ఈ విషయం ప్రభుత్వానికి. అధికారులకు, ప్రజా ప్రతినిధి లకు కూడా తెలుసు అయితే గుంతకల్లు మండలానికి ఆనుకొని వెళ్తున్న హంద్రీనీవా కాల్వ కసాపురం దగ్గర ఉన్న తూము ద్వారా పాత కొత్త చెరువు, వైటీ చెరువు మీదుగా గుత్తి చెరువు కూడా నీరు వదిలేవా రు. చెరువులు, పంటలు పచ్చగా కలకల లాడుతుం డేవి ఈ నీరు కింద దాదాపు 3,000 ఎకరాలు పైన రైతు లు వ్యవసాయం చేసుకునే వారు ఇప్పుడు హంద్రీనీవా నీరు కాలువలకు వచ్చి చాలా రోజులైంది ఈపాటికి కసాపురం దగ్గర ఉన్న తూము ద్వారా నీరు వదిలి ఉండవలసింది.కానీ ఇప్పటి వరకు నీరు వదలకపోవడం తో ఈ నీరు మీద ఆధారప డి జీవిస్తున్న రెండువేల మంది రైతులు. కూలీలు. మత్స్యకారులు. అనేక మంది ఆవేదన చెందుతు న్నారు. ఇప్పటికే నీరు వదిలి ఉంటే పంట పొలాలు పచ్చదనంతో రైతులు సంతోషంగా ఉండే వారని వేల ఏకరాలలో వరి మడులు వేసుకొని ఉండేవా రమని రైతులు బృందంతో ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. మరోపక్క వర్షాలు లేక చెరువులు ఎండిపోతు న్న పరిస్థితుల్లో మూగజీవా లైన పశువులు, గొర్రెలు, మేకలకు తినడానికి గడ్డి లేదు తాగడానికి నీరు దొరకని పరిస్థితి ఏర్ప డింది. ఇంత దుర్భర పరిస్థితుల్లో గుంతకల్ మండలంలోని దోసెలుడికి, గుండా, గుండాల తాండ, మొలక లపెంట, కొంగనపల్లి, ఓబులాపురం, శంకర్ బండ, వైటి చెరువు, అబ్బేదొడ్డి, చెర్లోపల్లి, రాజాపురం, మారేపల్లి, పెద్దొడ్డి, పులికేటి ఎర్రగుడి, గాంధీనగర్, మిట్టిమీద దంచర్ల, నర్సాపురం మొద లకు గ్రామాలలో మొత్తం 20 గ్రాములు పైనే దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ఇన్ని గ్రామాలలో వేళల్లో రైతులు కూలీలు రైతుల మీద ఆధారపడి జీవిస్తున్న అనేక మంది ఇబ్బందులు పడు తుంటే వీరిని ఆదుకోవల సిన ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వహించడం చాలా దుర్మార్గమైనది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కసాపురం దగ్గర ఉన్న హంద్రీ నీవా తూము ద్వారా వెంటనే చెరువులకు నీరు అందించి రైతులను ఆదుకో వాలని కోరుతున్నాం లేని పక్షంలో సిపిఎం పార్టీ బృందం రైతులను సమీకరిం చి తూము దగ్గరే ఆందోళన చేసి తూము ద్వారా రైతుల కు నీరు అందించే విధంగా చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు శాఖ నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు శాస, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వై టి సి రమేష్, సిఐటియు నాయకులు తిమ్మప్ప,పార్టీ నాయకులు సి. రాము, మస్తాన్, రైతులు వెంకట స్వామి, బుజ్జన్న, కదిరి రెడ్డి, ఆదినారాయణ, రామంజి, పకీరప్ప మొదలగు వారు పాల్గొన్నారు.



# వైఎస్సార్ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, తీసుకొచ్చిన సంస్కరణలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్మరించుకున్నాయి. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు మాట్లాడుతూ.. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఆయన పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడంతో పాటు, 2029లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయని అంజిబాబు తెలిపారు. పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు.వైఎస్సార్ మరణం పేద ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ.. ఆయన అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే

కఠిన చర్యలు తప్పవు సీఐ చాంద్ బాషా

ప్రజా జ్యోతి, చెన్నూరు, సెప్టెంబర్ 2 సమాజం లో అసాంఘిక కార్య కార్యక్రమాలకు పాల్పడితే కఠిన తప్పవని చెన్నూరు సిఐ చాంద్ భాష అన్నారు బుధవారం మండలంలోని రౌడీషీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో విద్రోహ శక్తులను ఉపేక్షించేది లేదని అన్నారు. కడప జిల్లా ఎస్పీ నచికేతం విశ్వనాథన్ ఆదేశాల మేరకు సంఘ వ్యతిరేక కార్యములకు పాల్పడి కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. కఠినః కఠిన వ్యవహరించవనితోపాటు జరుగుతుందని అని హెచ్చరించారు అలాగ నిర్మాత్మగా ప్రదేశాల్లో కార్యక్రమాలను ఫోన్ కెమెరా ద్వారా గుర్తించడం జరుగుతుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని పెంచుకొని జన ప్రవంతిలో కలిసి ఉండాలని ఆయన అన్నారు.



## జనసేనాని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా



**నంద్యాల ఆళ్లగడ్డ:సెప్టెంబర్=02 ప్రజాజ్యోతి** ఆళ్ళగడ్డ జనసైనికులు జనసేన పార్టీ రాయలసీమ జోన్ ఎలక్షన్ కమిటీ మెంబర్ ఎంఎస్ మాభుసేన్, కొట్లో బాబు ఆళ్ళగడ్డ ప్రతాప్ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శిరివెళ్ళ మండలం జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా సందర్శించి రక్తదానం చేసిన జనసైనికులకు సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ వలి,సాదక్, తలారి పెద్ద బాలయ్య, తేజ, మద్దిలేటి, తిమ్మరాజు, రంగస్వామి తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు!

**జనసైనికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రక్తదాన శిబిరం**

**నందవరం, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):** నందవరం మండలంలో జనసైనికులు ఘనంగా పవన్ కళ్యాణ్‌కు జన్మదిన వేడుకలు నిర్వహించారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు రేఖగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జనసేన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను జనసైనికులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జనసేన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నందవరం మండల జనసేన అధ్యక్షుడు పెద్ద ఎల్లప్ప ఆధ్వర్యంలో జనసైనికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వంలో రాజకీయాలను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా పవన్ కళ్యాణ్ ముందుకు సాగుతున్నారని కొనియాడారు.ఆయన ఆలోచనా విధానం,సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా నందవరం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం రేఖగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసైనికులు స్వీట్లు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పవన్ కళ్యాణ్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని,రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు చంద్ర,అంజి,బంగారి, ఇర్ఫాన్, తిమ్మప్ప, విజయ్, ఆదిల్, ప్రణీత్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## స్కాలర్‌షిప్‌ల పేరుతో సైబర్ మోసాలు - అప్రమత్తంగా ఉండాలి

**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్కాలర్‌షిప్‌ల పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచిం చారు.స్కాలర్‌షిప్ మంజూరైందని, నగదు ఖాతాలో జమ చేసేందుకు వివరాలు అవసరమంటూ ఫోన్ చేసి ఆధార్, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, పిన్, పాస్‌వర్డ్, ఓటీపీ వంటి వివరాలను అడిగే అవకాశం ఉందన్నారు. అలాగే దరఖాస్తు లేదా వెరిఫికేషన్ పేరుతో గుర్తుతెలియని లింకులు పంపడం, యాప్‌లు ఇన్‌స్టాల్ చేయించడం, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో డబ్బులు వసూలు చేయడం వంటి మోసాలకు పాల్పడవచ్చన్నారు.స్కాలర్‌షిప్‌కు సంబంధించిన సమాచారం వచ్చినప్పుడు సంబంధిత విద్యాసంస్థ లేదా అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి రహస్య వివరాలను ఇతరులకు వెల్లడించవద్దన్నారు.సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు సంబంధిత బ్యాంకును సంప్రదించాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు లావాదేవీలను నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు.



# డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 2,

**వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం డోన్,** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో బుధవారం ఉదయం 10:30 గంటలకువై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నివాళులు అర్పించడం జరిగింది, అంతేకాకుండా ఈ సందర్భంగా పాత బస్టాండ్ సమైక్య ఆంధ్ర కట్ట దగ్గర యూత్ కాంగ్రెస్, రాష్ట్ర కార్యదర్శి తెలుగువిజయ్ కుమార్,ఎన్ఎస్,యు ఐ, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్, ఆధ్వర్యంలోరక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ శిబిరాన్ని డోన్ పట్టణ సీఐ ఇంతాజ్ భాష ప్రారంభించారు,రక్తదానం చేసిన వారు, డోన్ ఆంధ్రప్రభ జర్నలిస్ట్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, వీరికి టౌన్ సీఐ ఇంతాజ్ భాష చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ రక్తం,సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడుటకు ఉపయోగపడుతుందని తెలిపారు,



రక్తం ఇచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు,పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ హైవే నందు ఉన్న వై.యస్.ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్,యు ఐ



నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ మద్దతుదారులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మరియు బైక్ ర్యాలీ

**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** యువత కలలను సాకారం చేస్తూ, వారికి బంగారు భవిష్యత్తు కు బంగారు బాటలు వేస్తూ నిరంతరం కృషి చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆయన జన్మదినోత్సవం సందర్భంగా గుంతకల్లులో జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో పట్టణంలోని బీరప్ప గుడి సర్కిల్ నుండి ప్రధాన రహదారి మీదుగా కథలగిరి మారమ్మ అవ్వ దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 12వ వార్డు కథల వీధిలో వార్డు జనసేన పార్టీ ఇన్చార్జి అంజి సాకారంతో జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఇక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభ నిర్వహించా రు. జనసేన పార్టీ యువజన విభాగం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా, కొత్త తరాన్ని, యువతరా న్ని, నూతన శక్తిని రాజకీయాల్లోకి ఆహ్వానిస్తూ జవాబుదారీతనం కలిగిన సమాజ నిర్మాణంలో యువ తను భాగస్వాములను చేయాలనే సంకల్పం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త వాసగిరి మణికంఠ తెలిపారు. పవన్ కళ్యాణ్ యువత కోసం తపిస్తున్న విధానాలకు అనుగుణంగా యువతను ప్రజాసేవలో భాగస్వాములను చేయడ మే యువజన విభాగం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.




ఈ కార్యక్రమం రేపటి బంగారు భవిత నిర్మాణానికి నాంది కావాల ని ఆకాంక్షించారు. దేశవ్యా ప్తంగా అసమానత లు లేని సమాజ నిర్మాణం, అభివృద్ధి కి నోచుకోని వర్గాలు లేకుండా చేయడం, పరస్పర స్నేహబంధాన్ని బలోపేతం చేయడం, పర్యావరణ పరిర క్షణ వంటి పవన్ కళ్యాణ్ సంకల్పాల సాధనకు యువ త తమ వంతు కృషి చేయా లని వాసగిరి మణికంఠ పిలుపునిచ్చారు. అనంతరం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా యువజన విభాగం ఆవిష్కరణ వీక్షణ మరియు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరమహి ళలు బండి చంద్రకళ, ఈరమ్మ, సుజాత జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెరి జీవన్ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, పామిడి, గుత్తి, గుంతకల్ మండలాధ్యక్షులు ధనుంజయ, చిన్న వెంకటేశులు, కురువ



పురుషోత్తం, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, మాజీ సోషల్ జస్టిస్ విభాగం జిల్లా సభ్యుడు పవన్ నెట్టి, 1వార్డ్ ఇంచార్జ్ హెన్రిపాల్, 31వ వార్డు ఇన్చార్జ్ విజయ కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, బోయ గడ్డ బ్రహ్మయ్య, నాగయ్య రాయల్, నందా, మురళి నాయక్, గాజులు రాఘవేంద్ర, రాయల్ రంగ, విజయ్, మారాకుల రమణ, అమర్, అనిల్, వీరేష్, మధు, మహేష్, రమేష్ రాజ్, ఆర్ సి సురేష్, రామంజి, నాగేంద్ర, రమేష్, ఫణి, పర్శ, రవి, మురళి నాయక్, సూరి, ధన మైనారిటీ నాయకులు దాదు, భాషా, సమీ, కృష్ణ, కృష్ణా నాయక్, హరీష్, వన్నూరు స్వామి, పామిడి, గుత్తి గుంతకల్ నుండి జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానికపోరులో ఏపార్టీ షేప్!..



**ఎత్తులు పైఎత్తులుఎవరికి లాభం..**

**ఎవరికి నష్టం!.. సమీకరణాలుఏలా ఉండబోతున్నాయి!..**

**అంతిమపోరులోవిజేత ఎవరు..**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి ప్రతినిధి)** స్థానికపోరులో విజయంసాధించినిలిచేది,ఎవరో గెలిచేదిఎవరో, ఏ.పి.టి. సి,!.. జడ్పీ,ఎన్నికలుముందువస్తే పరిస్థితిఏంటీ పంచాయతీ, ఎన్నికలువ స్తాయనిఆశతో కొన్ని పార్టీలు అభ్యర్థులుఎంపికపై ఫోకస్ పెట్టారు.తీరా? ఎం.పి.టి.సి,జడ్పీ, వస్తాయని, ప్రచారం ఊపం దుకోవడంతో, కొంతమీమాంసంలో పార్టీలుతల మున కలై ఆలోచనలో పడ్డారు.11పంచాయతీల్లో మొత్తం ఓటింగ్ 20వేలమంది ఓటర్లపైనేఉన్నారు.సహాజంగా కమ్యూనిస్టు, పార్టీ,సి.పి.ఎం,..వై.ఎస్,ఆర్,కాంగ్రెస్ పార్టీ,..కూటమి మధ్యే ప్రధాన పోటీ వుంటుందనే విషయం అందరికీ తెలిసిందే? స్థానికఎన్నికలుసమీపిస్తున్న తరుణంలో (ఈక్వేషన్స్) సమీకర ణాలుమారేఅవకాశాలు లేకపోలేదు.ముందుగా జడ్పీ... ఎం.పి. టి.సి!..విషయానికివస్తే (కమ్యూ నిస్టు),సి. పి.ఎం ,పార్టీ,వై. ఎస్.ఆర్,కాంగ్రెస్,పార్టీమధ్యేప్రధానపోటీ ఉండబో తోందని, ప్రస్తుత రాజకీయబలాబలాలుచూస్తే అర్థంమౌ తుంది. ఇక అధికార కూటమిగుమ్మంగాఉంది అడపాదడపా కార్యక్ర



మాలు నిర్వహించినా కార్యకర్తల్లో ఆయోమయం నెలకొంది. కాకపోతేఅధికారబలంకొంతఅడ్వాంటేజ్,అయ్యేఅవకాశాలు లేకపోలేదు.ఐతేబలంఉన్నా కలువుకొనిపో యేనాయ కులుకొం తకరువయ్యారనేవాదనలుతెరపైకివస్తున్నాయి.ఏజెన్సీగ్రామాల్లో ఎవ్వరుఎన్నిచెప్పినా కమ్యూనిస్టుపార్టీ,అంటే సి.పి.ఎం, పార్టీనిఢీకొట్టే సత్తా లేదనేచెప్పాలి.ప్రతీ పంచాయతీలోఆపార్టీకి నిర్దిష్టమైననాయకులు,శాఖల సభ్యులు,కార్యకర్తలు గట్టిగా ఉన్నారు.వై.సి.పి,విషయానికి వస్తే హెడ్ క్వాటర్లో పార్టీ చెక్కుచెదరలేదనేభావించవచ్చు,ఆపార్టీకినాయకులకన్నా కార్యకర్తలు,ఓటర్లే ఓన్ చేసుకోని పనిచేయడంవిశేషం ప్రస్తుతం11పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీకి అంటే కూటమికి ఒకేఒక్క పంచాయతీ ఉండటంతెలిసిందే?మొత్తం ఎం.పి.టి.సి,లు!..7కాగా సి.పి.ఎం, పార్టీకి, రెండు, చిన్నమట్టపల్లి,రామవరం,రెండుగెలిసి పొత్తుల్లోభాగంగా, ఎం. పి.పి,పీఠాన్ని కైవసంచేసుకోని ఈఐదేళ్ళ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేసింది.అందులోసందేహం లేదు. అభివృద్ధికి కేరాఫ్ గా నిలిసింది.ఇదిఒప్పుకోని తీరాల్సిందే. జడ్పీ.టి. సి,విష యానికి వస్తే జిల్లాలోనే ఏకైక జడ్పీ. టి.సి,గా మంచి పేరుంది.కానీ తెలుగుదేశంపార్టీ,అంటే కూటమి అధికారం




చేపట్టినా జడ్పీ.టి.సి,పట్టించుకోవడం లేదనేచర్చ సర్వత్రా విమర్శలకు దారితీస్తుంది.జడ్పీ.టి.సి,కి ప్రాధాన్యత అధిష్టానం ఇవ్వగలిగితే పరిస్థితులు వారికి అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉండొచ్చు.తెలుగుదేశం పార్టీ,రాజుపేట, జీడు గుప్ప,గెలిసి సత్తాచాటింది.ఇకవై.ఎస్,ఆర్,కాంగ్రెస్ పార్టీఏకంగా మొనక నపల్లి,రేఖపల్లి, వడ్డిగూడెం,కైవసంచేసుకోని అద్భుతమై నవిజయం సాధించింది.పార్టీ బలాలలాలు ఈవిధంగా ఉన్నాయి.ప్రస్తుతం దశ,దిశ,మారింది.సమీకరణాలు వేగంగానే చాపకిందనీరులా జరుగుతున్నాయి.ఇక భారతీయ జనతాపార్టీ, జనసేనపార్టీ,ఏపార్టీకైనా పరోక్షంగా"లేదా"ప్రత్యక్షంగా మద్దతు ఇస్తే లాభంచేకూరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి ఆయాపా ర్టీలనాయకు వ్యవహార శైలీమీద ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఏది ఏమైనా జనసేనపార్టీ ప్రభావం ఎంతోకొంత కొందరి విజయావ కాశాలపై ప్రభావం చూపుతుందని అంచనా వేస్తున్నారు. ఒకవిషయం గుర్తుం చుకోవాలి,భారతీయ జనతాపార్టీ, జనసేన,పార్టీకి గెలిచేఓ టింగ్ లేదేమో?కానీ ఓడించేందుకు ఉపయోగపడే ఓటింగ్ మాత్రం ఉందని గ్రహించాలి. దేనికి అడ్వాంటేజ్,దేనికి డిస్ అడ్వాంటేజ్,తెలియాలంటే కొద్దిరోజులువెయిట్ చేయాల్సిందే?

# ఘనంగా ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 2. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55.వ జన్మదిన వేడుకలు అనంతగిరి మండల కేంద్రంలో జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జనసైనికులు, పార్టీ నాయకులు, పంచాయతీ స్థాయి నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేయాలని, రాష్ట్ర అభివృద్ధిలోకీలక పాత్ర పోషించాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చిట్టం మురళి జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు పాంగి లక్ష్మణ్ మండల కార్యదర్శి సాగర మధు మండల నాయకులు డి.చంటి మండల నాయకులు అనంతగిరి ఎగువ శోభ పంచాయతీ నాయకులు రాజారావు బొంజోబాబు చిన్న. రామన్న.గంగరాజు. దేముడు నాగేష్. మజ్జి గడ్డయ్య ఎన్.ఆర్.పురం పంచాయతీ అధ్యక్షులు కర్రీ శేషు. కివర్ల పంచాయతీ అధ్యక్షులు పలువురు జనసేన నాయకులు సందర్భంగా మండల అధ్యక్షులు చిట్టం మురళి మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న పవన్ కళ్యాణ ఆశయాలను ప్రతి జన సైనికుడు ముందుకు తీసుకెళ్లా లని కోరారు.



# నీట్‌లో మెరిసిన గ్రామీణ విద్యార్థి -

**ముగతి గ్రామానికి చెందిన ఈడిగ అజయ్‌కుమార్‌కు 499 మార్కులు ఎంబీబీఎస్ సీటు**



**నందవరం, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఓ విద్యార్థి పట్టుదలతో చదివి నీట్ ఫలితాల్లో సత్తా చాటాడు. నందవరం మండలం పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన ఈడిగ అజయ్ కుమార్ నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.ముగతి గ్రామానికి చెందిన రైతు పెద్ద ఆంజనేయులు, అంజమ్మ దంపతుల కుమారుడైన అజయ్‌కుమార్ నీట్‌లో 499 మార్కులు సాధించి, 90,813 ఆలిండియా ర్యాంక్ పొందాడు. స్టేట్ కోటాలో ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురంలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. లక్ష్యసాధన: వ్యవసాయ కుటుంబానికి చెందిన అజయ్‌కుమార్ ఎలాంటి ఆడంబరాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన కోసం కష్టపడి చదివి ఈ విజయాన్ని అందుకోవడం విశేషం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అజయ్‌కుమార్ విజయం నిరూపించింది. ముగతి గ్రామంలో ఎంబీబీఎస్ సీటు సాధించిన తొలి విజయాల్లో ఇది ఒకటిగా నిలవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అజయ్‌కుమార్‌ను, అతని తల్లిదండ్రులను గ్రామ ప్రజలు అభినందిస్తూ భవిష్యత్తులో వైద్య రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రైతు కుటుంబం:– రైతు కుటుంబం నుంచి వైద్య విద్య వైపు అడుగులు వేసిన అజయ్‌కుమార్ విజయం గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పవన్ జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు

**ప్రజల మధ్య వేడుకలు నిర్వహించిన విన్నకోట సురేష్**



**బాపట్ల సెప్టెంబరు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బాపట్ల నియోజకవర్గంలో జనసేన నాయకుడు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరుప్రోలువారిపాలెం, కర్లపాలెం మండలం గణపవరం ఎస్టీ కాలనీలో ప్రజల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.మరుప్రోలువారిపాలెంలో మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు అందజేయగా, గణపవరం ఎస్టీ కాలనీలో మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు, పురుషులకు లుంగీలు పంపిణీ చేశారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడమే జనసేన కార్యకర్తల లక్ష్యమన్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాల్లో జనసేన రూరల్ మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కర్లపాలెం మండల అధ్యక్షుడు, బాపట్ల ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, నాయకులు కారుమూరి అంజినేష్, పసుపులేటి మహేష్, జ్యూస్ శ్రీను, పెద్ది నాగు, పెద్ది లక్ష్మణ్, అంకిరెడ్డి అనుష్‌కుమార్, అంకిరెడ్డి సుకుమార్, బిసా బత్తిన వెంకటేష్, పెద్దమల్లు గంగరాజు, పెద్దమల్లు తాతారావు, రాశంశెట్టి మణికంఠ తదితర కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సేవలు మరువలేనివి: జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎంగా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విద్య, వైద్య, ప్రజా అభివృద్ధి, సంక్షేమా పథకాల సేవలు మరువలేనివని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత, కీర్తిశేషులు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమా ల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి హంద్రీనీవా సుజల స్రవంతి నీటితో అభిషేకం నిర్వహించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కేవలం ఒక నాయకుడు కాదు... పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయి." "రైతుల కోసం జలయజ్ఞం, పేదల కోసం ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల తో కోట్లాది కుటుంబాలకు అండగా నిలిచిన మహానేత వైఎస్సార్. ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థా యిగా నిలిచిపోతాయి." "రాయలసీమ రైతుల సాగు నీటి కలను సాకారం చేయా లనే సంకల్పంతో హంద్రీనీవా సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు వైఎస్సార్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి." "వైఎస్సార్ పేరు ఉన్నంతకాలం ఆయన చేసిన సంక్షేమం, అభివృద్ధి, ప్రజాసేవ కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులర్పించారు.

# క్లోరోక్విన్ ఘటనపై ఎమ్మెల్యే ఫైర్!

**బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిగొల్లగుప్పలో పర్యటన..**

**బాధిత కుటుంబాలకు భరోసా**

**ఎటపాక, సెప్టెంబరు 2 (ప్రజాజ్యోతి):** క్లోరోక్విన్ మాత్రలు వికటించి అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రజ్జారోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హెచ్చరించారు. ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీ పరిధిలోని గొల్లగుప్ప గ్రామంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్యతో కలిసి ఆమె ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో ఇటీవల మలేరియాతో ప్రాణాలు కోల్పోయిన ఏడేళ్ల బాలిక మడవి జమున కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, బాధిత కుటుంబానికి తక్షణ సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు.

**మాత్రలు తీసుకున్న వారి వివరాలపై ఆరా**

గ్రామంలో ఎంతమందికి క్లోరోక్విన్ మాత్రలు పంపిణీ చేశారు, ప్రస్తుతం వారి పరిస్థితి ఎలా ఉందన్న అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందిని ఎమ్మెల్యే నిలదీశారు. మొత్తం 40 మంది పెద్దలకు, 30 మంది చిన్నారులకు మాత్రలు అందించినట్లు సిబ్బంది తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ప్రజారోగ్యం విషయంలో అలసత్వం వీడాలని ఆదేశించారు.

**ఆసుపత్రిలో బాధితులకు పరామర్శ**

అనంతరం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే శిరీషాదేవి, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆరుగురు రోగులకు మలేరియా పాజిటివ్‌గా తేలిందని, మిగతా వారి పరిస్థితి నిలకడగా ఉండటంతో డిశ్చార్జి చేసినట్లు వైద్యులు తెలిపారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

గొల్లగుప్ప గ్రామంలో తక్షణమే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు కూడా కాచి చల్లార్చిన నీటినే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో సొసైటీ అధ్యక్షుడు మాచినేని రాజేష్, కూనవరం మండల పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి వల్లభనేని చందు, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధుబాబు, తెలుగు యువత అధ్యక్షుడు పాటి సంపత్, ఐటీడీపీ అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్, ఎంపీటీసీ పాయం దేవి, మాజీ ఎంపీపీ శ్యామల తదితర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# ఆమదాలవలస లో మిన్నంటిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు
- అధిక సంఖ్యలో జనసేన కార్యకర్తలు , నాయకులు ,అభిమానులు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి : పేడాడ రామ్మోహన్
- అయ్యప్పస్వామి దేవాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు జనసేనాని శ్రేణులతో మహా బైక్ ర్యాలీ
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి







**ఆమదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమదాలవలస నియోజకవర్గం లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమదాలవలస బ్రిడ్జి డౌన్ జంక్షన్ నుంచి మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలతో పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం అమ్మ ఫంక్షన్ హాల్‌లో పవన్ కళ్యాణ్ యువజన విభాగం ఏర్పాటు కార్యక్రమాన్ని ఎల్.ఈ.డి స్క్రీన్ ద్వారా వీక్షించారు. అనంతరం భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ జన్మదిన వేడుకలను ఘనంగా ముగించారు.ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కేవలం ఒక వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరం ద్వారా ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా రక్తాన్ని అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.మహా బైక్ ర్యాలీకి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు చూపించిన స్పందన ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా క్రమశిక్షణతో ర్యాలీని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పవన్ కళ్యాణ్ ఎప్పుడూ యువత, ప్రజా సేవ, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారన్నారు.ఆయన ఆలోచనలు, ఆశయాల స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ,ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన పోలీసు వారికి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులకు, జనసేన నాయకులు , కార్యకర్తలకు, రక్తదాతలకు, బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వర రావు ,జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు , పొందూరు మండల పార్టీ అధ్యక్షులు ఎలకల రమణ , జనసేన పార్టీ కార్యకర్తలు , నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం.. ప్రజల గుండెల్లో మహానేత

**పొల్లూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం**

**-- విద్యార్థులకు గొడుగుల పంపిణీ**

**మోతుగూడెం సెప్టెంబర్ 2. ప్రజా జ్యోతి** మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పొల్లూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా సంయుక్త కార్యదర్శి పేపకాయల శ్రీను ఆధ్వర్యంలో మహానేత చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఆకేటి సీత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. అనంతరం మహానేత జ్ఞాపకార్థం పొల్లూరు పాఠశాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులకు గొడుగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డు శివరామకృష్ణ, వేగి రాజా, త్రిమూర్తులు, వెంకట్, నాని, సుబ్బయ్య, మాజీ ప్రజాప్రతినిధులు మీనా సుజాత, పల్లాల మాదిరెడ్డి, శ్రీదేవి, ఏసు, డ్వాక్రా సభ్యులు దుర్గ, రవణమ్మ, నూకరత్నం, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# వై యస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళు లర్పించిన వైసీపీ నాయకులు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 2.** దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా పాలకొల్లు లో గాంధీ బొమ్మల సెంటర్ వద్ద పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్టేట్ సి ఇ సి మెంబర్ గుణ్ణం నాగబాబు ,మాజీ యస్ సి కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్ పాలకొల్లు మండల జడ్పీటీసీ నడపన గోవిందరాజు నాయుడు పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, స్టేట్ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కర్రజయసరిత స్టేట్ అంగన్వాడీ ఉపాధ్యక్షురాలు మద్దా చంద్రకళ పట్టణ జిల్లా వివిధ అనుబంధ కమిటీ నాయకులు వార్డు అధ్యక్షులు ఈ కార్యక్రమం లో పాల్గొనారు.

# డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 2,

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు,**



నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు డోన్ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆలా మోహన్ రెడ్డి జనసేన నాయకుడు మైఖేల్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు, జనసైనికులు మహిళ వీరమాతలు కూటమి నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. కృష్ణదేవరాయలు సర్కిల్ నుండి పాత బస్టాండ్ వరకుర్యాలీ నిర్వహించారు,జనసేన డోన్ ఇంచార్జిఆలా మోహన్ రెడ్డి పార్టీ ఆఫీస్ నందు అన్నదాన కార్యక్రమం, సేవా కార్యక్రమాలుజరిగినవి, గుత్తి రోడ్డు అమ్మహోటల్ సర్కిల్ నందు మైఖేల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, కేక్ కట్ చేయడం జరిగినదని తెలిపారు, ఈ కార్యక్రమంలో డోన్ ఇన్చార్జి ఆలమోహన్ రెడ్డి, మైకేల్, జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఆనందంగా జరుపుకున్నామని అభిమానులు తెలిపారు,

# పాలకొల్లులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.



**పాలకొల్లు ప్రజా జ్యోతి** రిపోర్టర్ కొట్టి రామం. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55 వ పుట్టినరోజు వేడుకలు పాలకొల్లు మారుతి సెంటర్ వద్ద అమ్మ నాన్న పవన్ కళ్యాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ట్రస్ట్ సభ్యులు జనసేన పార్టీ టౌన్ , మండల నాయకులు అభిమానులు పవన్ పుట్టిన రోజు కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్బంగా రక్తదాన శిబిరం, అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న పవన్ కళ్యాణ్ ఫౌండేషన్ అధ్యక్షులు చెన్నంశెట్టి గోవర్ధన్, దాసిరెడ్డి శ్రీనివాస్ ,చుండూరి రంగ నాయుడు, అంబటి సాయి, మండల రజిని , గంటా రమేష్ ,నల్లమోతు ప్రసాద్, గణేష్ మైగపుల, గమ్మిడి మహేష్, బోలిశెట్టి నాగసాయి తదితర ఫౌండేషన్ సభ్యులు, జనసేన పార్టీ టౌన్ , మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన - వైకాపా నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 02**: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: దివంగత ప్రజానేత డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్బంగా వైకాపా నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి మిట్టమీదపల్లిలో గల వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళ్లు అర్పించారు. చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ మహానేత ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమపథకాలు ప్రజలకి ఎంతో దోహద పడ్డాయి అని తెలిపారు అటువంటి గొప్ప నేతకి జన్మించిన మన ప్రజా నాయకుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో ప్రజా శ్రేయస్సుకోసం అహర్నిశలు శ్రామిస్తున్నాడు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ రత్నమ్మ బసవనపల్లి సుధాకర్ రెడ్డి సడ్లపల్లి తిమ్మారెడ్డి నారాయణ రెడ్డి గోపాల్ రెడ్డి ఎంపీటీసీ కృష్ణ వేణి నాగరాజు మాజీ సర్పంచ్ రాజు వీరంపల్లి సుధాకర్ రెడ్డి రంగనాథ్ కగల్లు సుబ్బి రెడ్డి తుమకుంట చంద్ర మంజు తిమ్మి రెడ్డి లోకేష్ రెడ్డి గంగాధరప్ప జెసిబి కిట్టప్ప ప్రకాష్ జులప్ప సురేష్ అశోక్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో రక్తదానం.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 2.** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పెనుగొండలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద కూటమి నాయకులు ఘనంగా జరిపారు ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ సమక్షంలో పవన్ పుట్టినరోజు కేకు ను కట్ చేసి అందరికీ పంచారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పితాని సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన రోగులను పలకరించి, వారి యోగక్షేమాలు, వైద్య సౌకర్యాలు, వైద్యుల సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ను రాజకీయ నిరుద్యోగులతో పోల్చిన పల్నాడు జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలకు యండిపియస్ మాదిగ దళ పోరాట సమితి సవాల్

**"నీ మెడలో పార్టీ కండువాలు మారాయి కానీ మా మెడలో ఉన్న కండువా మాత్రం నిన్న, నేడు, రేపు ఒక్కటే!"**

**రాయచోటి సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** ఎమ్మార్పీఎస్ ను రాజకీయ నిరుద్యోగులతో పోల్చి మాట్లాడిన పల్నాడు జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వ్యాఖ్యలను యండిపియస్ తీవ్రంగా ఖండిస్తోంది.లావు శ్రీకృష్ణ దేవరాయలు ఎమ్మార్పీఎస్ ను విమర్శించే నైతిక స్థాయి మీకు లేదు.రాజకీయాల్లో పార్టీలు మారవచ్చు, రాజకీయ కండువాలు మారవచ్చు. కానీ మాదిగల హక్కుల కోసం మా సంఘాలు చేస్తున్న పోరాటం మాత్రం ఏనాడూ మారలేదు. అవ్వసరము ఐతే అందరూము కలిసి కట్టుగా ఉంటాము అని గుర్తు పెట్టుకో అని రాజకీయ నాయకులు కు రాజకీయ పార్టీ నాయకులుకు సవాల్ విసిరిన యండిపియస్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ మాదిగ పల్నాడు జిల్లాలో మీ విజయానికి మాదిగల ఓట్లు, మా జాతి కార్యకర్తల కృషి ఎంతో కీలకం. ఉంది. గుర్తు చేసుకోవాలి రాజకీయ నాయకులు.ఆ విశ్వాసాన్ని గుర్తుంచుకోవాల్సిన మీరు, అదే మా సంఘాలును అవమానించే విధంగా మాట్లాడటం మీ రాజకీయ అనుభవ రాహిత్యానికి నిదర్శనం.సంఘాలు ఎవరి రాజకీయ పదవుల కోసం పుట్టిన సంస్థలు కాదు.ఎవరి మెప్పు కోసం నడిచే సంస్థలు కాదు.మాదిగల హక్కుల కోసం ఏర్పడిన ఉద్యమ సంస్థలు.రోడ్లపై పోరాడినా, ధర్నాలు చేసినా, రాస్తారోకోలు చేసినా, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చినా---అది మాదిగల హక్కుల కోసం మాత్రమే.కాబట్టి మా సంఘాలు పోరాటాలను రాజకీయ నిరుద్యోగులతో పోల్చే ముందు, మీ రాజకీయ ప్రయాణాన్ని, మా ఉద్యమ ప్రయాణాన్ని ఒకసారి పోల్చి చూసుకోండి.పార్టీ కండువాలు మార్చుకోవడం రాజకీయ నాయకుల నిర్ణయం కావచ్చు కానీ పోరాట కండువాను మార్చకుండా మూడు దశాబ్దాలుగా మాదిగల హక్కుల కోసం నిలబడటం మా మాదిగ జాతి చరిత్ర.లావు శ్రీకృష్ణ దేవరాయలు మా జాతి నీ తక్కువ చేసి మాట్లాడితే మాదిగ సమాజం చూస్తూ ఊరుకోదు.భవిష్యత్తులో మాదిగలు మీ రాజకీయ వ్యాఖ్యలకు ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం




చెబుతారు.మా జాతి నీ విమర్శించే ముందు సంఘాల చరిత్రను తెలుసుకోండి.మా జాతి మాదిగ జాతి పోరాటం చరిత్రను చదవండి.మాదిగల ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకోండి.మా సంఘాలు ను తక్కువ చేసి మాట్లాడటం అంటే మాదిగల పోరాటాన్ని అవమానించడమే!మా జాతి కోసము పోరాడుతూ ఉన్న వారి పై విమర్శలు చేసిన మీరు పల్నాడు జిల్లాలో రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు. అని యండిపియస్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ మాదిగ హెచ్చరిక జారీ చేశారు

# రాజన్న కు ఘన నివాళులు

**తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారన్న ములకనూరు తిమ్మరాయుడు**

**వైయస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని నాయకులు పిలుపు**

**కంబదూరు సెప్టెంబర్:2(ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ ఖాన్,** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు కంబదూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని కంబదూరు మండల కేంద్రంలో ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమం ,అభివృద్ధి జలయజ్ఞం ,ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ,వంటి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు నేటికీ తెలుగు ప్రజల హృద యాలలో చెరగని ముద్ర వేశారని, వైయస్సార్ ఆశయ సాధన కోసం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ఆర్ సీపీ బాటలో నడుద్దామని, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు,జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, జిల్లా బూతు విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీపీ భీమేష్ ,జడ్పిటిసి గుద్దేళ్ల నాగరాజు,కో ఆప్షన్ నెంబర్ ఫయాజ్,వైస్ ఎంపీపీ సోమశేఖర్,నియోజకవర్గ ఆర్టిఐ విభాగం కన్వీనర్ కిరణ్,మైనార్టీ విభాగం దాదు,ఎంపీటీసీ మల్లేష్, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప,మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు,శివ ప్రసాద్ మల్లికార్జున,బేల్దారి హనుమంత రాయుడు,కావేటి నాగార్జున, ఓంటారెడ్డిపల్లి వెంకటేశు



లు,చంద్ర,ఈడిగ హరి, మారుతి, రవి, ప్రవీణ్ ,నవ, లోకేష్,నీళ్ల బాబు,జల్లిపల్లి తిమ్మరాజు అంజి నాగన్న,కావేటి రమేష్,శ్రీనివాసులు, శివరాం ప్రసాద్, ఈరన్న, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చౌప్పెల్ల లో బండారు శ్రీనివాసు ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ఆలమూరు సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం పరిదిలో గల చొప్పెల్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆలమూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సూరపురెడ్డి సత్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసు ముఖ్య అతిథిగా పాల్గొని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి కార్యకర్తలు నాయకులు మరియు కూటమి నాయకులు డి.సి చైర్మన్ మెర్ల గోపాలస్వామి, బిజెపి ఆలమూరు మండలం పార్టీ అధ్యక్షులు సుంకర శ్రీ రాములు పాల్గొని జనసేన అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు.అనంతరం బండారు శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటి సియం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ముఖ్యంగా గిరిజన గ్రామాలకు రోడ్లు త్రాగు నీరు అలాగే పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసి గ్రామాల్లో అభివృద్ధి చేయిస్తు దేశంలో పంచాయతీ రాజ్ కు మంచి గుర్తింపు తీసుకుని వచ్చిన ఘనత డిప్యూటి సియం పవన్ కళ్యాణ్ కే చెందుతుందని,అలాగే గత ప్రభుత్వం హయాంలో రోడ్లను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులను మంజూరు చేయించి మునుపెన్నడూ లేని విధంగా రోడ్లు వేయించడం దగ్గర నుండి జాబ్ కేలండర్ వరకూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందిని మరియు అమరావతి, పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి స్థాయిలో పనులను వేగవంతం చేసారని తెలిపారు.అనంతరం గ్రామంలో గల దివ్యాంగులకు, ఉపాధి హామి శ్రామికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం నుండి కూటమి నాయకులు పినపళ్ల తాజా మాజీ సర్పంచ్ సంగీత సుభాష్,చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస చౌదరి,ఆకుల రామ



కృష్ణ, నైనాల శ్రీ రామ చంద్రమూర్తి, బళ్ళ హారికృష్ణ, సకుమళ్ళ ఆది పట్టాభిరామన్న,నాగిరెడ్డి వెంకటేశ్వరావు (బాసు),నల్లా వెంకన్న, రాయుడు లక్ష్మణరావు, దంగేటి పెద సత్యనారాయణ, సోము శ్రీను,మెర్ల శ్రీను, తోరాటి వెంకన్న, తోరాటి నాని, నాగిరెడ్డి మహేష్,అన్యం బంటి,పల్ల శ్రీను, సోము గంగాధర్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాహ్నవి కుటుంబానికి ఎమ్మెల్యే శిరీషాదేవి భరోసా







**రూ.10 వేల ఆర్థిక సాయం.. రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంపై హామీ**

**కూనవరం, సెప్టెంబర్ 2: ప్రజా జ్యోతి** కూనవరం మండలంలో ఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి పర్యటించారు. పల్లూరు గ్రామానికి చెందిన జాహ్నవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తనవంతుగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే విషయంలో హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ఆకస్మికంగా ఏపీఆర్ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులు, పాఠశాలలోని పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలపై సంబంధిత సిబ్బందితో చర్చించారు.ఈ కార్యక్రమంలో కూనవరం మండల టీడీపీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ రసూల్, యూనిటీ ఇన్‌చార్జ్ దాసరి నాగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు ముప్పిన బోయిన నాగరాజు, సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్, కోక్కిరేణి ఆదినారాయణ, గడ్డిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరుగు పందెం లో గోల్డ్ మెడల్ సాధించిన రాజేష్ ను అభినందించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్ మున్సిపల్ పారిశుధ్య కార్మికుడి టి. సురేష్ కుమారుడు టి.రాజేష్ గత నెల 24 మరియు 25 వ తేదీలలో తిరుపతి లో జరిగిన అమరావతి స్టేట్ చంపియన్షిప్ 100 మీటర్స్ పరుగు పందెం లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా బుధవారం గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ దేవి వారి ఛాంబర్ నందు రాజేష్ ను ప్రత్యేక అభినందించారు.

# రామకృష్ణాపురంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

**ఆకు నల్లి నివారణకు రైతులకు ఏవో సుధామాధురి సూచనలు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం రామకృష్ణా పురం గ్రామంలో ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వ హిం చారు.కార్యక్రమంలో భాగంగా వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు పంటలో ఆకు నల్లి ఉధృతి అధికంగా ఉన్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా ఏవో సుధా మాధురి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం వేడిగా ఉండటంతో ఆకు నల్లి ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆకు నల్లి గుర్తించిన వెంటనే ఎకరానికి ప్రొపినోఫాస్ 400 మిల్లీలీటర్లను లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల చొప్పున కలిపి,పొలం మొత్తం తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు.పంట సాగు చేస్తున్న రైతులందరూ రైతు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతు నమోదు సంఖ్య (ఫార్మర్ ఐడీ) తప్పనిసరి చేసినందున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంటా శ్రీను,వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సీతారామమూర్తితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాజన్నకు నివాళులు



**కంబదూరు సెప్టెంబర్:2 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన. కంబదూరు మం డలంకాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చెన్నంపల్లి మధుసూదన్, డిసిసి ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఈరన్న, మండల జనరల్ సెక్రెటరీ అండేపల్లి సత్తి, పాళ్లూరు నారాయణస్వామి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# కాలం గడిచినా.. ప్రజల గుండెల్లో వైఎస్సార్-రామిశెట్టి నాని

**--ఒమ్మంగిలో మహానేత 17వ**

**వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు సూచనల మేరకు,మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి బుల్లిరామకృష్ణ (నాని) ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను నాయకులు స్మరించుకున్నారు.ఈరోజు సందర్భంగా రామిశెట్టి నాని మాట్లాడుతూ పేదలకు భరోసా,రైతులకు అండగా నిలిచి,విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసిన మహానేతగా వైఎస్సార్‌ను కొనియాడారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు.పదవి ముగిసినా,కాలం గడిచినా ప్రజల హృదయాల్లో వైఎస్సార్ స్థానం చెక్కుచెదరదని అన్నారు.ప్రజల కోసం జీవించిన నాయకుడిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని పేర్కొంటూ జోహార్ వైఎస్సార్ అంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొప్పన గంగారావు, గిదుతూరి శ్రీరాములు,దారా నూకరాజు,కొప్పన నాయుడు,రామకుర్తి సత్యరాజా,అర్జంపూడి పెదకాపు,షేక్ ఇస్మాయిల్, బోనాల వెంకటేష్,సూరవరపు ఏసుబాబు తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, జన్మదిన వేడుకలు!..

**ఏకకాలంలో!..**
**రంపచోడవరంలో!..**
**వరరామచంద్రాపురంలో!..**
**వడ్డిగూడెంలో!..**
**రేఖపల్లి జంక్షన్ లో!..**
**జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మండలంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్, జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం వి.ఆర్. పురంలో, జనసేనపార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనసేనపార్టీ కేంద్ర కార్యాలయ ఆదేశాల మేరకు రంపచోడవరం, నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయిన రంపచోడవరంలో, నిర్వహించిన జన్మదిన వేడుకల్లో భారీ బైక్ ర్యాలీచేపట్టి, రంపచోడవరం సెంటర్లో కేక్ కట్ చేసి, అనంతరం ర్యాలీగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని అక్కడి రోగులకు, బాలింతలకు పండ్లుపంపిణీ చేశారు.ప్రజాసేవే లక్ష్యంగా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం జరిగింది.రంపచోడవరం కార్యక్రమాలను ముగించుకుని మండలకేంద్రానికి చేరుకున్న అనంతరం జనసేన పార్టీ నాయకులు, జనసైనికుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పవన్ కళ్యాణ్, చిత్రపటానికి పాలాభిషేకంచేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రేఖపల్లి జంక్షన్ లో కేక్ కట్ చేసి స్వీట్స్, పంపిణీ చేశారు. ఈసందర్భంగా జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, మాట్లాడుతూ, ప్రజలకోసం తన జీవితాన్ని అంకితం చేసిన జననాయకుడు పవన్ కళ్యాణ్ అని, కొనియాడారు. అన్యాయాన్ని ప్రశ్నించే, ఏకైక నేతగా కొణిదెల పవన్ కళ్యాణ్, ముందుంటారని, ధైర్యానికి ఆయన ప్రతిరూపమని పేర్కొన్నారు. పేదలు, రైతులు, గిరిజనులు, యువత సంక్షేమం కోసం నిరంతరంఆలోచించే మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. పదవి కోసం కాదు,ప్రజల కోసం పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లో అడుగుపెట్టిన నాయకుడే పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పర్యావరణపరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాపాలనలో తనదైన ముద్ర వేసుకున్నారని వివరించారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా నిండు నూరేళ్ల జీవించాలని, రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం వడ్డిగూడెం గ్రామంలో గూటాల సమ్మరాజు, పండు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళ, ఉపాధ్యక్షు రాలు బాగుల ప్రమీళారాణి, యూత్ ప్రెసిడెంట్ పెడపెట్ల పవన్ కళ్యాణ్, మండల కార్యదర్శి బాగుల అంజనరావు,సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాసరావు,కనుగుల శ్రీనివాస్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శులు, మాచర్ల వేణు బాబు,కొత్తూరి శేషు,ముంజపు శ్రీరామ్,కోట్ల మోహన్ రెడ్డి,రాజి రెడ్డి,రేఖపల్లి



పంచాయతీ అధ్యక్షులు చింతకాయల భవాని శంకర్, తేజ, శశి,నాగుల్ మీరా, నవీన్, రాజు, రమేష్, జస్వంత్, చిన్నమట్ట పల్లి, సున్నం నాగేశ్వరరావు ,కారం సత్తిబాబు, పండు, వడ్డిగూడెం పంచాయతీ నాయకులు గూటలసమ్మరాజు, కుడియం వెంకటేష్, కుడియం. వినోద్,రేవు పండు,గూటాల రాము,సోంది బద్రి,సోంది పండు,కుంజ పోసి బాబు,ధర్మల ముతేష్,బొర్ర సందీప్, మడివి చందు, వీర మహిళలు, యువత, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి 17వ వర్ధంతి



**కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా అన్నవరంలో అపర భగీరథుడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి కార్యక్రమం కేకే ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించడం జరిగింది. వర్ధంతి సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆ మహానేత ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు అని కొనియాడారు ఇప్పుడు ఆయన కొడుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా అదే పందాలు నడుచుకుంటున్నారని రానున్నటువంటి 2029 సంవత్సరంలో అధికారంలో రావడం తధ్యమని కొనియాడారు ఈ కార్యక్రమంలో అన్నవరం వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షులు ఆసిన్ శ్రీను మరియు నాయకులు కార్యకర్తలు కొండపల్లి అప్పారావు బొబ్బిలి వెంకన్న బాబు దడాల సతీష్ చల్లా వీర్రాజు గంపల సత్తిబాబు సింగంపల్లి రాము గునూరు పోతురాజు బలువు బాబి గంపల జై గంగరాజు బిళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పోలవరం ఎడమ కాలువకు జలహారతి

**--పాయకరావుపేటలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ**
**జలహారతికి వెళ్లే బస్సులు జెండా ఊపి బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ**




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పోలవరం ఎడమ కాలువ నీటి విడుదల సందర్భంగా నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సభా స్థలికి వెళ్లే బస్సులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, అధికారులు,ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ తోట్లకార్మికుల పిల్లలకు విద్యా ఉపకార వేతనాలు.

**దరఖాస్తులకు సెప్టెంబర్ 8.ఆఖరి తేదీ.**
**కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు. వెల్లడి.**



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 2. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అనంతగిరి మండలం.** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కాఫీ తోట కార్మికుల పిల్లల కోసం 2026--27. ఆర్థిక సంవత్సరానికి విద్యా ఉపకార వేతనాలు, ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు శెట్టి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులుదరఖాస్తులను ఈ నెల 8.వ తేదీ లోగా సమర్పించాలని కోరారు. 11.వ తరగతిపిల్లలకు రూ.5,000 అందిస్తారని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఒక విద్యార్థి కి ఒక విద్యార్థినికివిడివిడిగా రూ.2,500. అందజేస్తారు ప్రభుత్వ గుర్తింపు పొందిన కాఫీ తోటలు/క్యూరింగ్ వర్క్సులో పనిచేసే ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల కార్మికుల మొదటి ఇద్దరు సంతానం అర్హులు. క్లర్కులు, డ్రైవర్లు, సూపర్వైజర్లు, మేనేజర్ల పిల్లలకు ఇది వర్తించదు.నిర్ణీత దరఖాస్తులను రెండు ప్రతులలో పూరించి.. ఫోటో, ఆధార్, స్టడీ సర్టిఫికేట్, యజమాని సర్టిఫికేట్ కొండపోడు పట్టా కలిగిన రైతులు 10. తరగతి మార్కుల పత్రం, బ్యాంకు పాస్‌బుక్ కాపీలతో జతచేయాలన్నారు. పూర్తి వివరాలు కోసం 8332965696 ఫోన్ నెంబర్ కుసంప్రదించాలని ఆయన తెలిపారు.

## కౌతాళం జూనియర్ కళాశాలలో పోక్సో చట్టం,నేరాలు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సీఐ యుగేందర్





**కౌతాళం సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** కౌతాళం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల యందు బుధవారం రోజున విద్యార్థులకు పోక్సో చట్టం మరియు బాలల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ సార్ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు,రోడ్డు భద్రత,మహిళా భద్రత,బాల్య వివాహాలు, డయల్-100,1930, 1098 హెల్ప్ లైన్ నంబర్ల గురించి అవగాహన కల్పించడమైనది.అలాగే పోక్సో చట్టం వాటి ముఖ్యాంశాలు మంచి స్పర్శ (గుడ్ టచ్) -- చెడు స్పర్శ (బాడ్ టచ్) మధ్య తేడా,సైబర్ నేరాల నుండి రక్షణ, సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం గురించి వివరించారు.అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటీపీలు లేదా ఇతర గోప్య వివరాలను పంచుకోవద్దని సూచించారు.ఎవరైనా వేధింపులకు గురిచేసినా అనుమానాస్పదం గా ప్రవర్తించినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులుకు లేదా లెక్చలర్లకు, పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు,పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సొసైటీ కార్యాలయం ప్రారంభం

**బ్రాహ్మణుల ఆర్థిక ప్రగతికి మరో ముందడుగు - ఎమ్మెల్యే**



**బాపట్ల సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బ్రాహ్మణ వర్గాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే దిశగా బాపట్ల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభమైంది. బీమావారిపాలెం పార్కు సమీపంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధంగా ఏర్పాటైన ఈ సొసైటీ ద్వారా బ్రాహ్మణ వర్గాలకు ఆర్థిక పరమైన సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. సొసైటీ కార్యకలాపాలు బాపట్లలో విస్తరించేందుకు తాత్కాలిక కార్యాలయం కీలకంగా నిలవనుంది.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేలంపేటపు బుచ్చి రాంప్రసాద్, స్థానిక కూటమి నాయకులు, బ్రాహ్మణ సంఘాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్సార్ కు నివాళులు

**కుక్కునూరు,ప్రజా జ్యోతి సెప్టెంబర్ 2 :** కుక్కునూరులో మహానేతకు ఘన నివాళులు అర్పించినవైఎస్ఆర్సిపిశ్రేణులు. ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా కుక్కునూరు మండల కేంద్రంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినారు.ప్రధాన కూడలి వద్ద ఉన్న వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వైస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర.రాజేష్ మాట్లాడుతూ, రైతులు,పేదల కోసం వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్,108, జలయజ్ఞం వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్,రాయి సత్యనారాయణ,రావు,యువజన విభాగం మండల అధ్యక్షులు చేకూరి నవీన్ వర్మ,ఎస్సీ సెల్ కుక్కునూరు మండల అధ్యక్షులు బాను ప్రసాద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీమొబైల్ మిస్సైతే!..

**స్మార్ట్ పోలీసింగ్ ద్వారా రికవరీచేస్తాం!..**
**ఎస్సై షేక్ సాధిక్!..**

**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మీ మొబైల్,"మిస్సైపోతే"పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే స్మార్ట్ పోలీసింగ్"యాప్"ద్వారా రికవరీ చేసి మీమొబైల్ మీకు అందిస్తామని, వరరామచంద్రాపురం,స్టేషన్ ఎస్సై షేక్ సాధిక్,పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్ నోట్, విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం, మనవి. ఆర్.పురం, మండలం చింతరేవుపల్లి, గ్రామానికి చెందిన వ్యక్తి, మొబైల్ ఆరు నెలలక్రితం పోగొట్టుకోవడం జరిగిందని, దానిని స్మార్ట్ పోలీసింగ్ యాప్ ధ్వారా, రికవరీ చేశామని తెలిపారు.నేడుఅతని మొబైల్, అతనికి అప్ప జెప్పడం జరిగిందని, తెలిపారు. మనస్టేషన్ పరిధిలో ఎవరిదైనా మొబైల్, మిస్సైన వెంటనే సంప్రదిస్తే పోలీసు వారికి ఫోన్ వివరాలు, వివరిస్తే "స్మార్ట్ పోలీసింగ్"ద్వారా మీమొబైల్ ఫోన్, రికవరీ చేసి అందజేస్తామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు, వినియోగించుకోవాలని కోరారు.

## దివంగత నేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లోనే ఉన్నారు

**-మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు-**



**బుట్టాయగూడెం సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):-** ప్రజల గుండెల నిండా నిలిచి ఉన్నా వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు వ్యాఖ్యానించారు.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మండలంలో ఉన్న అన్ని రాజశేఖరరెడ్డి విగ్రహాలకు స్థానిక వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.దీనిలో భాగంగా పోలవరం నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం బాలరాజు బుట్టాయగూడెం లో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల సంక్షేమం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.రైతులు,పేదలు,మహిళలు,విద్యార్థులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అందరి మనసులను గెలుచుకున్నారని అన్నారు.వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే జనసేన పోటీ చేసిన ప్రతి చోట అభ్యర్థులను గెలిపించాలి.



**కూనవరం, సెప్టెంబర్ 2. ప్రజా జ్యోతి** కూనవరం మండలం చినార్కూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొనిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం జనసేన నాయకులు పాయం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ మన చిన్నారుకుర్ పంచాయితీ అభివృద్ధి చెందాలంటే పవన్ కళ్యాణ్ ఆశయాలతో పాలన అందించే జనసేన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. పవన్ కళ్యాణ్ అవినీతి లేని రాజకీయం నీతి నిజాయితీ,ఆలోచన విధానం ఆయన పట్టుదల నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని ఆయన మేధస్సుతో నేడు ఆదివాసి ప్రాంతాల్లో ఎన్నడూ చూడని విధంగా వేల మైల దూరంలో రోడ్లు నిర్మించి, సాధ్యం కానీ రోడ్ల నిర్మాణాలను సుసాధ్యం చేసి చూపించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, డిప్యూటీ సీఎం స్థానంలో ఉండి ఇంతటి ఘనత దూర దృష్టితో సాధిస్తున్నారంటే నాడు సీఎం స్థానంలో ఉంటే ఎంతటి అభివృద్ధి చేసి చూపిస్తారో ఈ కొద్ది రోజుల పాలనలోని ప్రజలు చూస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలో ఆయనకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు కుంజా విజయ్ కుంజ విష్ణుమూర్తి కుంజా నాగేశ్వరావు సాగర్ ప్రవీణ్ జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశం**



**కరీంనగర్ :** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి గణేష్ నిమజ్జన స్థలాన్ని సందర్శించిన మేయర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి** రీ-సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సర్వే అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ-సర్వే పనులను బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తి చేసిన సర్వే వివరాలను ఏడి కుసుమ కుమారుని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు నోటీసుల జారీ ప్రక్రియ, సర్వే బృందాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సర్వే నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 70 గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ భూ పునఃసర్వే పనులను వేగవంతం చేసి, మొదటి విడత సర్వేను నవంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సర్వే పనులు మందకొడిగా సాగుతున్నందున వేగం పెంచాలని, ప్రతి మండలంలో రీ-సర్వే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే బృందాల సంఖ్యను పెంచడంతో పాటు రోవర్ పరికరాల కొనుగోలు ప్రక్రియను ముమ్మరం చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. జిల్లాలో లైసెన్సుడ్ సర్వేయర్లు97 మంది ఉన్నారని అందరూ సర్వేలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్లలో 54 మంది విధులకు హాజరు కావడం లేదని ఏడి కుసుమ కుమారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ అనంతరం కూడా విధులకు హాజరుకాని పక్షంలో ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినట్లు భావించి లైసెన్స్‌ల రద్దుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే డిజిటల్ భూ సర్వే ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. సర్వే సమయంలో రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను అందుబాటులో ఉంచి సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సర్వే సిబ్బంది, లైసెన్స్డ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైద్య దంపతులు




**మంచిర్యాల :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలోని గర్మిళ్ల ప్రాంతంలో మల్లేష్ అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా ఆకస్మికంగా గుండెనొప్పి రావడంతో కుప్పకూలిపోయారు అదే సమయంలో ఆయన వెనుక కారులో వస్తున్న వైద్య దంపతులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్, డాక్టర్ సునీత వెంటనే స్పందించి సీపీఆర్ చేసి మల్లేష్ ప్రాణాలను కాపాడారు. సకాలంలో స్పందించి నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వైద్య దంపతుల మానవత్వం చాలా గొప్పదని అందరు ప్రశంశించారు అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎంత కీలకమో సమాజానికి తెలియజేసిన సంఘటనగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా వైద్య దంపతులను బీజేపీ కార్పొరేటర్లు ముఖేష్ గౌడ్ కస్తూరి నాగరాజు బోట్ల అనిత?సత్యం అభినందించి ఘనంగా సత్కరించారు.

## 1000 రోజుల ప్రజా పాలన సందర్భంగా ప్రయాణికులకు మిఠాయిల పంపిణీ

**రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలనను పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక గోదావరిఖని బస్టాండ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా బస్టాండ్‌లోని బస్సులో ప్రయాణికులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆప్యాయంగా సంభాషించి, వారి సమస్యలు, ప్రయాణ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రయాణికులకు స్వయంగా మిఠాయిలు తినిపించి ప్రజా పాలన 1000 రోజుల వేడుకల్లో వారిని భాగస్వాములను చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణికులు ప్రశంసించారు. ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఆర్థికంగా భరోసా కల్పిస్తోందని వారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో పేర్కొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**ఆర్జీ త్రీ జియం ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ అందజేత**



**కమాన్ పూర్** సింగరేణి సంస్థలో పనిచేస్తూబాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. సింగరేణి రామగుండం-3 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న వి.పి.వర్గీస్ సెక్యూరిటీ సర్వీస్ కంపెనీకి చెందిన 120 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంస్థ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, తమ విధులను అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సంస్థ ఆస్తులను కాపాడాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఐడెంటిటీ కార్డుల ద్వారా సిబ్బందికి అధికారిక గుర్తింపు లభించడం, హాస్పిటల్ బుక్స్ ద్వారా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం. రామచంద్రారెడ్డి, ఏస్వోటు జిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, డివై పి ఎం ఎన్. వంశీధర్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, వి పి వర్గీస్ కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల పిట్ కార్యదర్శులు శ్రీనివాసరాజు, గోపతిరమేష్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మబ్బు శంకర్, బి. కిరణ్ రెడ్డి, ఆకుల వెంకన్న తో పాటు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిరసన

**గోదావరిఖనిలో 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన..**

**మున్సిపల్ కార్యాలయంలో ధర్నా..**

**వ్యాల్ల హరీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**



**గోదావరిఖని:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం గోదావరిఖనిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులు పూర్తయినా ఒక్కో వర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై వ్యక్తిగత విమర్శలు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా పాలన సాగిస్తోందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గంలో కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రెడ్డి విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టిస్తూ, కూచివేతల పర్వంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రామగుండం ప్రాంత అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడతారని వ్యాల హరీష్ రెడ్డి అన్నారు.?ఈ నిరసన కార్యక్రమంలో మిరియాల రాజిరెడ్డి, కోరుకంటి చందర్, కౌశిక హరినాథ్, మూల విజయ రెడ్డి, ఫ్లోర్ లీడర్ మేకల సమ్మన్న,మాజీ కోఆప్షన్ తస్లీమ్ భాను,నడిపెల్లి మురళీధర్ రావు, , కర్క పద్మజ, రమేష్, కిషన్ రెడ్డి, జహిద్ భాష, అయితే శివకుమార్, బక్కి కిషన్,బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, నటుపల్లి శ్రీనివాస్, ఈదునూరి శ్రీకాంత్,రంగు దుర్గ ప్రసాద్, అనిల్ రావు, కళావతి, పర్శ స్వాతి, ఉదయ్తో, మేడం సతీష్ ఎర్రవల్లి శ్రీనివాస్, నరేష్, కొండ సురేష్, రవి లతో పాటు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ పరీక్షలు ఎదుర్కొని విజయాలను సాధించాలి.

**రామగుండం ఏసీపి రమేష్**




**గోదావరిఖని** శారద నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ పరీక్షకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఏసిపి రమేష్ విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ ,రిసోర్స్ పర్సన్ అక్బరుద్దీన్ , కోర్ కమిటీ మెంబర్ మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించగా,డాక్టర్ జి సుబ్బారావు వ్యాఖ్యత గా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసీబీ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొని మంచి విజయాలను సాధించడానికి నిరంతరము కష్టపడి క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని,చెడు అలవాట్లను దూరం ఉంచాలని,కళాశాలలో అధ్యాపకులు చెప్పిన వాటిని పాటించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ వారు మా కళాశాలలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ గారు మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ నరహరి ఐఏఎస్ గారి జీవిత చరిత్రను విద్యార్థులకు బోధిస్తూ ఎంతగానో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. ఆలయ ఫౌండేషన్ నిర్వహించే సేవ కార్యక్రమాలను వివరించి దాని ప్రాధాన్యత ను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అక్బరుద్దీన్ గారు యూపీఎస్సీ పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలి ఏ విధంగా విజయం సాధించాలి ఏ విధంగా సమాజానికి సేవ చేయాలి అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమం అనంతరం అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## ములుగు జిల్లా పాలంపేటలోని ‘గొల్లల గుడి’కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు



భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక పత్రికా ప్రకటన తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల ‘గొల్లల గుడి’ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) ‘గెజిట్ ఆఫ్ ఇండియా’ (ప్రత్యేక సంచిక) పార్ట్- ఎఎలోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (తితి) కింద ప్రచురితమైంది. “ప్రాచీన కట్టడాలు-పురావస్తు ప్రదేశాలు-అవశేషాల చట్టం-1958” (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప-సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు ‘ఏఎస్ఐ’ ఈ ప్రకటన జారీ చేసింది. ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం ‘కాకతీయ రుద్రేశ్వర’ (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ ‘గొల్లల గుడి’ ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన ‘త్రికూటాలయం’గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, ‘సునిశిత రంధ్రాల వల’ పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది. ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది

## బిజినెస్

### వరుసగా మూడో సెషన్‌లోనూ నష్టాలు

### మూటగట్టుకున్న స్టాక్ మార్కెట్‌లు..!




దేశీయ స్టాక్ మార్కెట్లు (ౕాశీఎఎ మీుతీఎవం) వరుసగా మూడో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు (ాఅశ్రీ ాతీఅఎవ) పెరగడం, బాండ్ ఈల్డ్స్ ఎగబాకడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. దాంతో ఇన్వెస్టర్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి తగ్గింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ (ావఅంవఇ) 373.93 పాయింట్లు నష్టపోయి 76,570.35 వద్ద స్థిరపడింది. నిఫ్టీ (చీఅటఎ) 141.35 పాయింట్లు తగ్గి 23,914.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 24 వేల స్థాయి కంటే దిగువన ఉన్నంతకాలం మార్కెట్‌లో బేరిష్ (అమ్మకాల ఒత్తిడి) ధోరణి కొనసాగే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు పెరిగినప్పుడు షేర్లను విక్రయించే 'సెల్ ఆన్ రైజ్' వ్యూహం అనుకూలంగా ఉండొచ్చని పేర్కొన్నారు. నిఫ్టీ మరింత పడితే 23,700–23,730 స్థాయికి చేరే అవకాశం ఉందని ఓ విశ్లేషకుడు అంచనా వేశారు. క్రూడాయిల్ ధరలు పెరగడంవల్ల ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన మార్కెట్‌పై ప్రభావం చూపింది. కంపెనీల ఉత్పత్తి వ్యయాలు పెరిగే అవకాశాలు కూడా ఇన్వెస్టర్లను అప్రమత్తంగా మార్చాయి. మరోవైపు బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఈక్విటీలతో పోలిస్తే బాండ్లపై ఆసక్తి పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, విప్రో ఇండియా, బజాజ్ ఆటో షేర్లు ఎక్కువగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. ఆటో రంగం అత్యధికంగా దెబ్బతిన్నది. నిఫ్టీ ఆటో సూచీ రెండు శాతానికి పైగా పడిపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మీడియా సూచీలు కూడా బలహీనంగా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.53 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.33 శాతం నష్టపోయాయి. అయితే నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మార్కెట్ ట్రెండ్‌కు భిన్నంగా మెరుగ్గా రాణించింది. అధిక చమురు ధరలు, పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్ వల్ల ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. దాంతో సమీప కాలంలో మార్కెట్‌లో అప్రమత్తమైన ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఉద్యోగాల్లో 'కొత్త రిజర్వేషన్లు' కావాలి!!




ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల్లో కొన్ని రిజర్వేషన్లు ఉన్నాయి. ఇందులో ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు, మహిళలు.. ఇలా రకరకాల రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ప్రయివేటు ఉద్యోగాల విషయానికి వస్తే ఇక్కడ ఇలాంటి రిజర్వేషన్లు లేవు. అయితే కృత్రిమ మేధ విస్తృతంగా పెరుగుతూ ఉద్యోగాలను మింగేస్తున్న నేపథ్యంలో కొత్త రకం రిజర్వేషన్లు కావాలన్న భావనలు పెరుగుతున్నాయి. అవే 'మానవ రిజర్వేషన్లు'. కృత్రిమ మేధ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉద్యోగాల భవిష్యత్తుపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక ప్రతిపాదన చేశారు. సాంకేతికంగా ఏఐ చేయగలిగినప్పటికీ, కొన్ని ఉద్యోగాలను పూర్తిగా మనుషులకే కేటాయించే 'హ్యూమన్ రిజర్వ్' కేటగిరీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇటీవల ప్రచురించిన దాదాపు 6,000 పదాల వ్యాసంలో గేట్స్ ఈ ఆలోచనను వెల్లడించారు.

వేగంగా మారనున్న ఉద్యోగ ప్రపంచం

ఏఐ ప్రభావం గతంలోని కంప్యూటర్, ఇంటర్నెట్ వంటి సాంకేతిక మార్పుల కంటే వేగంగా ఉండొచ్చని గేట్స్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే డిజిటల్ వ్యవస్థల్లో ఏఐని అమలు చేసే అవకాశం ఉండటంతో, ఉద్యోగాల్లో మార్పులు దశాబ్దాల సమయం తీసుకోకపోవచ్చని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఎంట్రీ–లెవల్, మిడ్–లెవల్ ఉద్యోగాలు గణనీయంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందన్నారు.

కస్టమర్ సపోర్ట్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డేటా విశ్లేషణ, రుణాల అంచనా వంటి అనేక పనులను భవిష్యత్తులో ఏఐ నిర్వహించే అవకాశం ఉందని గేట్స్ పేర్కొన్నారు. కేవలం ఉద్యోగాలు కోల్పోయిన వారికి మరో ఉద్యోగం కోసం శిక్షణ ఇవ్వడం మాత్రమే సరిపోదని, ప్రభుత్వాలు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

'హ్యూమన్ రిజర్వ్' అంటే?

గేట్స్ ప్రతిపాదించిన ఈ విధానం ప్రకారం, AI లేదా రోబోట్లు ఒక పనిని చేయగలిగినా.. సమాజం నిర్ణయిస్తే ఆ పనిని మనుషులకే పరిమితం చేయవచ్చు. ప్రకృతి రిజర్వ్‌లలో కొన్ని ప్రాంతాలను అభివృద్ధికి దూరంగా ఉంచినట్లే, కొన్ని ఉద్యోగాలను కూడా సాంకేతిక ఆటోమేషన్ నుంచి రక్షించాలన్నది ఈ ఆలోచన.

ప్రత్యేకంగా వృద్ధుల సంరక్షణ, పిల్లల సంరక్షణ, విద్య, ఆరోగ్య సేవలు వంటి రంగాల్లో మానవ సంబంధాలు, భావోద్వేగం, నమ్మకం కీలకమని గేట్స్ అభిప్రాయపడ్డారు. తన తండ్రికి అల్జీమర్స్ వ్యాధి సమయంలో అందిన సంరక్షణను ఉదాహరణగా తీసుకున్న ఆయన.. కొన్ని సందర్భాల్లో మానవీయ స్పర్శకు ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని పేర్కొన్నారు. అయితే ప్రతి రంగంలోనూ ఏఐని నిషేధించాలని ఆయన చెప్పలేదు. ఉదాహరణకు విద్య, వైద్యంలో ఏఐని పూర్తిగా తొలగించడం కాకుండా, మనుషుల సామర్థ్యాన్ని పెంచే సాధనంగా ఉపయోగించవచ్చని సూచించారు. కొన్ని ఉద్యోగాలను శాశ్వతంగా, మరికొన్నింటిని కొంతకాలం మాత్రమే 'హ్యూమన్ రిజర్వ్'గా ఉంచే అవకాశం ఉండాలని గేట్స్ అభిప్రాయపడ్డారు.

**AI వినియోగంపై 'టోకెన్ ట్యాక్స్'**

ఉద్యోగాలపై AI ప్రభావాన్ని తగ్గించేందుకు మరో ఆసక్తికరమైన ప్రతిపాదనను గేట్స్ చేశారు. టోకెన్లు, రోబోట్లపై పన్ను విధించాలని సూచించారు. ప్రస్తుతం ఒక ఉద్యోగిని నియమిస్తే కంపెనీ పేరోల్ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. అదే పనిని రోబోట్ లేదా ఏఐ ద్వారా చేయిస్తే ఆ విధమైన పన్ను భారం ఉండకపోవడం వల్ల కంపెనీలు ఆటోమేషన్ వైపు వేగంగా వెళ్లే అవకాశం ఉందని ఆయన వాదించారు.

ఈ పన్ను ద్వారా వచ్చే ఆదాయాన్ని ఉద్యోగాలు కోల్పోయిన వారికి రీ–స్కిల్లింగ్, శిక్షణ, సామాజిక భద్రతా కార్యక్రమాలకు వినియోగించవచ్చని గేట్స్ సూచించారు. ఏఐ వినియోగాన్ని పూర్తిగా అడ్డుకోవడం కాకుండా, మానవ కార్మికులను ఒక్కసారిగా భర్తీ చేసే వేగాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన ఉందని తెలుస్తోంది.

**40 శాతం ఉద్యోగాలు రిజర్వ్ చేయొచ్చా?**

గేట్స్ చేసిన వ్యాఖ్యల్లో మరో అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. అమెరికన్ మీడియా సంస్థ ఆక్సియోస్‌తో మాట్లాడిన సందర్భంగా, అత్యంత కఠినమైన రూపంలో అమలు చేస్తే ప్రారంభ దశలో దాదాపు 40 శాతం ఉద్యోగాలను 'హ్యూమన్ రిజర్వ్'గా ఉంచే అవకాశం ఉందని ఆయన ఊహించారు. అయితే ఇది తుది లక్ష్యం లేదా అధికారిక విధాన ప్రతిపాదన కాదని, ఇలాంటి సంఖ్యను నిర్ణయించడం కూడా చాలా క్లిష్టమని ఆయన అంగీకరించారు.

**ప్రభుత్వాలకు గేట్స్ సూచన**

AI ప్రభావాన్ని ఎదుర్కోవడానికి దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ కొత్త వ్యవస్థలు అవసరమని గేట్స్ చెబుతున్నారు. ఉద్యోగాలు మాత్రమే కాకుండా సైబర్ భద్రత, ఆరోగ్యం, విద్య, పిల్లలపై ప్రభావం, ఆర్థిక అసమానతలు వంటి అంశాలపైనా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయోజనాలు అందరికీ చేరాలంటే, దాని వల్ల ఏర్పడే నష్టాలను కూడా సమాజం ముందుగానే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నది ఆయన వాదన.

# మైక్రోఫైనాన్స్ సంస్థల వైపు బ్యాంకుల చూపు..




సూక్ష్మ రుణాలివ్వడంలో బ్యాంకులు రూటు మారుస్తున్నాయి. నేరుగా రిటైల్ రుణగ్రహీతలకు కాకుండా మైక్రోఫైనాన్స్ సంస్థలకు (ఎంఎఫ్ఐ) రుణాలివ్వడానికి మొగ్గు చూపుతున్నాయి. ఏప్రిల్––జూన్ త్రైమాసికంలో నేరుగా వ్యక్తులకు ఇచ్చిన రుణాలు వార్షికంగా 28.5 శాతం తగ్గి రూ. 83,080 కోట్లకు చేరాయి. గత క్యూ1లో ఇది రూ. 1.16 లక్షల కోట్లుగా నమోదైంది. తాము నేరుగా ఇవ్వకుండా మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా రుణాలివ్వడానికి బ్యాంకులు మొగ్గు చూపుతుండటం ఇందుకు కారణం. సమీక్షాకాలంలో ఎన్‌బీఎఫ్‌సీ––ఎంఎఫ్ఐలు బ్యాంకుల నుంచి సమీకరించిన నిధులు 64.8 శాతానికి పెరగడం దీనికి నిదర్శనం. తాజా ఎంఎఫ్ఐఎన్ మైక్రోమీటర్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. బ్యాంకుల నుంచి ఎన్‌బీఎఫ్‌సీ––ఎంఎఫ్ఐలు తీసుకున్న రుణాలు 91.4 శాతం ఎగిసి రూ. 21,407 కోట్లకు చేరాయి. ఈ సంస్థలు సేకరించిన మొత్తం నిధుల్లో బ్యాంకుల వాటా 80.4 శాతంగా ఉండగా, బ్యాంకేతర సంస్థల వాటా 12.1 శాతంగా నమోదైంది. ఎక్స్‌టర్నల్ కమర్షియల్ రుణాలు 5.3 శాతంగా ఉన్నాయి. మైక్రోఫైనాన్స్ పరిశ్రమలో రుణ పరిమాణం పెరుగుతూ, రుణగ్రహీతల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో బ్యాంకులు ఎంఎఫ్ఐలకు మరింతగా నిధులు సమకూరుస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

**నివేదికలో మరిన్ని విశేషాలు..**

జూన్ 30 నాటికి పరిశ్రమ మొత్తం మైక్రో––క్రెడిట్ పోర్ట్‌ఫోలియో వార్షికంగా 6.9 శాతం తగ్గి రూ. 3.29 లక్షల కోట్లకు దిగి వచ్చింది. యాక్టివ్ లోన్ అకౌంట్లు 12.5 కోట్ల నుంచి 9.9 కోట్లకు తగ్గాయి. సూక్ష్మ రుణాల్లో ఎన్‌బీఎఫ్‌సీ––ఎంఎఫ్ఐల వాటా పెరిగి పోర్ట్‌ఫోలియో రూ. 1.46 లక్షల కోట్లకు చేరింది. ఇది ఈ విభాగంలో 44.3 శాతం వాటాకు సమానం. ఎన్‌బీఎఫ్‌సీ––ఎంఎఫ్ఐల పోర్ట్‌ఫోలియో వార్షికంగా 5.2 శాతం పెరగ్గా, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల వాటా 6.1 శాతం తగ్గింది. ఎన్‌బీఎఫ్‌సీ––ఎంఎఫ్ఐలు క్యూ1లో 43.1 శాతం అధికంగా రూ. 29,820 కోట్ల రుణాలిచ్చాయి. అదే సమయంలో క్లయింట్ల సంఖ్య వార్షికంగా 11.3% తగ్గి 3.1 కోట్లకు పరిమితమైంది. రుణ ఖాతాల సంఖ్య 10.5%క్షీణించి 3.8 కోట్లకు చేరింది. ఒక్కో అకౌంటు ద్వారా రావాల్సిన రుణ బాకీ సగటున 27.8 శాతం పెరిగి రూ. 29,406 నుంచి రూ. 37,584కు చేరింది. రుణగ్రహీతల సంఖ్య తగ్గినప్పటికీ సగటు రుణ పరిమాణం గణనీయంగా పెరగడాన్ని ఇది సూచిస్తోంది.

# భారత్ వేదికగా మహిళల చాంపియన్స్ ట్రోఫీ




మహిళల క్రికెట్‌లో తొలిసారి నిర్వహించనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యమివ్వనుంది. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారత్‌కు ఆతిథ్య హక్కులను జారీ చేస్తూ బుధవారం ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు ముంబై, వడోదర వేదికలుగా చాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ టోర్నీలో టాప్–6 టీమ్స్ తలపడనున్నాయి. అయితే తొలుత మహిళల తొలి చాంపియన్స్ ట్రోఫీకి శ్రీలంక ఆతిథ్యమివ్వాల్సింది. కానీ ప్రస్తుతం శ్రీలంక పాలనా పరమైన సమస్యలతో సతమతమవుతున్న వేళ ఐసీసీ రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడలేదు. దీంతో చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను శ్రీలంక నుంచి భారత్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. శ్రీలంకలో టోర్నీ నిర్వహణ సాధ్యం కాకపోవడంతో జూలైలో జరిగిన ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో లంకకు బదులుగా టోర్నీని బంగ్లాదేశ్, సౌతాఫ్రికా, భారత్ రూపంలో మూడు ప్రతిపాదనలు చేసింది. తాజాగా ఐసీసీ బుధవారం భారత్‌కు ఆతిథ్య హక్కులు కట్టబెడుతూ తుది నిర్ణయం తీసుకుంది. జూలై 6 అర్హత కటాఫ్ తేదీ నాటికి ఐసీసీ మహిళల టీ20ఐ టీమ్ ర్యాంకింగ్స్‌లో తమ స్థానాల ప్రకారం అర్హత సాధించిన ఆ ఆరు జట్లు రౌండ్–రాబిన్ లీగ్‌లో పోటీపడతాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు ఫిబ్రవరి 28న జరిగే ఫైనల్‌కు చేరుకుంటాయి. కటాఫ్ ర్యాంకింగ్స్ ప్రకారం ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంకలు తొలి చాంపియన్స్ ట్రోఫీలో ఆడనున్నాయి.

## స్పోర్ట్స్

### ఫైనల్‌కు ఈస్ట్ జోన్..

### మెరిసిన షమీ, వైభవ్, ఇషాన్




**బెంగళూరు:** దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ ఫైనల్ చేరింది. మంగళవారం ముగిసిన సెమీస్‌లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్.. 4 వికెట్ల తేడాతో సెంట్రల్ జోన్‌ను ఓడించి ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్ స్కోర్లు (266) సమమవగా మూడు రోజు రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన సెంట్రల్.. 158 పరుగులకే ఆలౌట్ అయింది. ముకేశ్ కుమార్ (4/44), వెటరన్ పేసర్ మహ్మద్ షమీ (3/56) ధాటికి సెంట్రల్ బ్యాటర్లు క్రీజులో నిలువలేకపోయారు. అమన్ మొఖాడె (41) టాప్ స్కోరర్. 159 పరుగుల స్వల్ప ఛేదనలో వైభవ్ సూర్యవంశీ (43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40)తో పాటు కెప్టెన్ ఇషాన్ (39 నాటౌట్) రాణించడంతో ఈస్ట్ జోన్ 4 వికెట్లు మిగిలుండగానే విజయం అందుకుంది.

**నార్త్ జోన్‌కు ఆధిక్యం**

సౌత్ జోన్, నార్త్ జోన్ మధ్య మరో సెమీస్ రసవత్తరంగా సాగుతున్నది. 112 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత సౌత్ 312 స్కోరు వద్ద ఆలౌటైంది.తర్వాత రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన నార్త్.. మూడో రోజు ఆట నిలిచే సమయానికి 7 వికెట్ల నష్టపోయి 256 రన్స్ చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 139 పరుగుల ఆధిక్యంలో ఉంది. బౌలర్లకు సహకరిస్తున్న పిచ్‌పై ఆట చివరిరోజైన బుధవారం విజయం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరం.

## పాక్ క్రికెట్‌లో మళ్లీ సంక్షోభం!.. సెలక్షన్ కమిటీకి మిస్బా ఉల్ హక్ రాజీనామా




కరాచీ: ఇంగ్లండ్ పర్యటనలో దారుణంగా విఫలమవుతున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుతో పాటు ఆ దేశ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి రచ్చకెక్కాయి. మూడో టెస్టుకు ముందు ఉన్నట్టుండి ఏకంగా ప్రధాన కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌పై వేటు వేయడమే గాక జట్టులోని ఏడుగురు సభ్యులను టీమ్ నుంచి విడుదల చేయడం వివాదాస్పదమైంది. తనకు సమాచారం లేకుండానే పీసీబీ ఈ నిర్ణయం తీసుకున్నదనే కారణంతో మనస్తాపానికి గురైన మాజీ సారథి మిస్బా ఉల్ హక్.. నేషనల్ సెలక్షన్ కమిటీ నుంచి తప్పుకున్నాడు. తన రాజీనామాను అతడు బోర్డుకు అందజేయగా కోచ్, ఆటగాళ్లను తప్పించడంపై దిగ్గజ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది స్పందిస్తూ.. 'అసలు ఈ నిర్ణయం వెనుకున్న లాజిక్ ఏంటో నాకైతే అర్థం కావడం లేదు. ఐదు టెస్టులకే కోచ్‌పై ఎందుకు వేటు వేసినట్టు?' అని ప్రశ్నించాడు.

# కవిత ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారా



**హైదరాబాద్ :** తెలంగాణా రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైఖరి ఆమె రాజకీయ ధోరణి ప్రత్యర్ధులను ఎంచుకునే విధానం అదే సమయంలో ఆమె చేస్తున్న విమర్శలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆమె తన సొంత కష్టాలను జనంలో పెడుతూ కన్నీరు పెడుతున్నారు. ఆమె తనను బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేసింది అని ప్రశ్నిస్తున్నారు. తండ్రి కేసీఆర్ కి తనకు మధ్య చిచ్చు పెట్టారంటూ కొందరు నేతల మీద విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేకించి రెడ్లను ఆమె టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. ఆమె ఎందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నారు అన్నదే ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. సోషల్ మీడియా కోసమా : ఇదిలా ఉంటే కల్వకుంట్ల కవిత సోషల్ మీడియాలో ప్రచారం కోసం మాట్లాడుతున్నారు అన్న చర్చ సాగుతోంది. ఆమె ఏమి మాట్లాడాలనుకుంటున్నారు, ఏమి మాట్లాడుతున్నారు అన్నది అర్థం కావడం లేదని అంటున్నారు. ఆమె మాటలు ఆమె చేస్తున్న వ్యాఖ్యల మీద బయట ఇదే డిస్కషన్ అవుతోంది. కవిత ఎంపీగా చేశారు, ఎమ్మెల్సీగా చేశారు, కానీ ఆమె చేస్తున్న విమర్శలు కానీ రాజకీయ వ్యాఖ్యానాలు కానీ పరిణితి లేకుండానే చేస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆమె ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తారో కూడా అర్థం కావడం లేదని అంటున్నారు. ఒక రోజు ఆమె హరీష్ రావు మీద ఘాటు అయిన విమర్శలు చేస్తారు. ఆ మరుసటి రోజు హరీష్ రావుని క్షమిస్తాను అంటారు, ఆ వెంటనే మరో నేత మీద మండిపడతారు, ఇలా ఆమె చేస్తున్న విమర్శలకు విలువ ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. ఇక కవిత హరీష్ రావుని తిడుతూ ఒక రోజు స్టేట్మెంట్ ఇస్తారు, ఆ మరుసటి రోజే సంతోష్ రావుని ఘాటుగా విమర్శిస్తారు. వీళ్లే నన్ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారు అని ఆమె అంటారు, ఇదంతా సోషల్ మీడియాలో మైలేజ్ కోసం ఆమె ఇలా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అయినా సరే ఆమె అనుకున్న మైలేజ్ రావడం లేదని కూడా వినిపిస్తోంది. తాజాగా ఆమె నిజామాబాద్ మీటింగులో మాట్లాడుతూ తాను హరీష్ రావుని సంతోష్ రావుని క్షమిస్తానేమో కానీ ప్రశాంత్ రెడ్డిని అసలు క్షమించను అంటూ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఆమె బాధ ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని అంటున్నారు. కవిత మాట్లాడుతున్నది చూస్తే ఫక్తు ఫ్యామిలీ పంచాయతీగానే ఉంది. ఆమె బీఆర్ఎస్ నుంచి ఆ మధ్యన సస్పెండ్ అయ్యారు. ఈ రోజుకీ ఆమె అదే మాట మాట్లాడుతున్నారు. ఇదంతా జనంలో సానుభూతి కోసమే అని అంటున్నారు. అయితే అది రాకపోవడంతో ఆమె ఎవరెవరినో ముందు పెట్టి విమర్శలు చేస్తున్నారు. నిజానికి బీఆర్ఎస్ కేసీఆర్ ది. దాని వ్యవహారాలు మొత్తం చూస్తోంది కేటీఆర్. మరి ఒకరు తండ్రి అయితే మరొకరు అన్నయ్య, ఇలా సాగే ఫ్యామిలీ పంచాయతీలో ప్రశాంత్ రెడ్డికి కానీ మరొకరికి కానీ ఏమి సంబంధం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కి ఎవరైనా కవిత గురించి చాడీలు చెబితే వింటారా, ఆయన ఎంతటి సీనియర్ నాయకుడో అందరికీ తెలుసు కదా అంటున్నారు. పైగా కుమార్తె గురించి తండ్రికి చెప్పే పరిస్థితి ఉంటుందా అని అంటున్నారు. తనను పార్టీ నుంచి బయటకు పంపాలన్నా ఉంచాలన్నా కేసీఆర్ కి కేటీఆర్ కే సర్వాధికారాలు ఉంటాయని ఆమెకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. కానీ వారిని వదిలేసి వేరే వాళ్లను అంటే లాభమేంటి అన్న ప్రశ్నలు వస్తున్నాయి. రెడ్లను దూరం చేసుకుంటే : తెలంగాణా రాజకీయాల్లో రెడ్లు బలమైన శక్తిగా ఉన్నారు. నిజానికి బీఆర్ ఎస్ రెండు సార్లు అధికారంలోకి రావడానికి రెడ్లు కూడా ప్రధాన కారణం అని చెబుతారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పార్టీ పరంగానే ఓటు బ్యాంక్ ఉంది కానీ సొంతంగా సామాజిక వర్గం ఓట్లు ఎంత అన్న చర్చ వస్తోంది. అలాంటిది రెడ్ల మీద విరుచుకుపడితే కవిత కొత్త పార్టీకి కూడా లాభమేంటి అని అంటున్నారు. అయినా సరే కవిత ప్రతీ జిల్లా తిరుగుతూ అక్కడ రెడ్డి నాయకుల మీద నోరు పారేసుకుంటున్నారు అని అంటున్నారు. ఆమె ఈ మధ్యనే నల్గొండ జిల్లాకు వెళ్లి జగదీశ్వర రెడ్డిని అంటే ఆయన లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేశారు అని అంటున్నారు. ఆ తర్వాత ఆమె నుంచి నో కామెంట్ అన్నట్లుగా ఫుల్ సైలెంట్ అయిపోయారని చెబుతున్నారు. ఇక మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్ళి మరో రెడ్డి ఆయనను అంటే ఆయన కూడా ఘాటుగానే కౌంటర్ ఇచ్చేశారు. రాజకీయం చేయడం అంటే : ఇపుడు నిజామాబాద్ వెళ్ళి ప్రశాంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. నిజానికి కవిత తన పార్టీ బీసీల కోసం అని చెప్పుకుని తిరుగుతున్నారు కానీ బీసీలతో ఆమెకు సంబంధం ఏంటని బీసీ సంఘాలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయం చేయడం అంటే ఇది కాదు కదా అని కూడా అంటున్నారు. తమ పార్టీ విధానాలు చెప్పుకోవాలి, నిర్మాణాత్మక విమర్శలు చేయాలి, అధికార పార్టీ తప్పులు ఉంటే ఎత్తి చూపాలి కానీ తమ కుటుంబ పంచాయతీలు జనంలో ఎత్తుకుని కన్నీరు పెట్టినా లేక ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినా నష్టం తప్ప లాభం ఏమి ఉంటుందని అంటున్నారు. మొత్తానికి కవిత రాజకీయం అంతా సోషల్ మీడియాలో హైప్ కోసం అన్నట్లుగానే ఉందని కామెంట్స్ వస్తున్నాయి.

## భారత్‌ను అస్థిర పనిచేందుకు కుట్ర.


**న్యూఢిల్లీ :** మన దేశానికి పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్‌జీ ఉద్యమాలు రెజీమ్ చేంజ్ తీసుకొచ్చాయి. భారత్‌లో కూడా అలాంటి మార్పులు కావాలనే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వ మార్పులు, తిరుగుబాటు ఉద్యమాలతో పాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి. సామాజిక అసమతుల్యత పెరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు, అంతర్జాతీయ సహకారం సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేపాల్‌లో ఇటీవలి వరదల సమయంలో సహాయం అందించడంలో విఫలతలు కనిపించాయి. పాలనా అనుభవం, సంస్థాగత సామర్థ్యం లోపం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ మార్పుతో రాదు.. సుస్థిర వ్యవస్థలు, బాధ్యతాయుత పాలన అవసరం అని ఈ అనుభవాలు చెబుతున్నాయి.భారత్‌లో సాపేక్షంగా స్థిరమైన ప్రభుత్వం, సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని వర్గాలు పాలకుల మార్పును లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. దేశం అస్థిరపడితే ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా చైనా లాంటి దేశాలు లాభపడతాయనే అంచనాలు కొందరిలో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని శక్తులు విదేశీ ప్రభావాలకు లోనై దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్‌లాంటి అస్థిర దేశాల నమూనాను భారత్‌పై ప్రయోగించాలనే ఆలోచనలు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయిఎన్నికల సమయంలో లేదా అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నప్పుడు రైతు ఉద్యమాలు, సరిహద్దు ఆందోళనలు వంటివి తీవ్రరూపం దాల్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు బ్రిక్స్ వంటి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొత్త ఉద్యమాలు ప్రారంభం కాబోతున్నాయనే చర్చలు ఉన్నాయి. చిన్న సంఘటనలను పెద్దవిగా చిత్రీకరించి, వాటిని దేశవ్యాప్త అశాంతికి కారణంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. బిహార్‌లో జరిగిన ఒక ఘటనను అతిగా ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు దీనికి ఉదాహరణ. ఇలాంటి ప్రచారాలు సమాజంలో అప్రమత్తతను తగ్గించి, అవాస్తవాలను నిజాలుగా చూపే ప్రమాదం ఉంది.ఏ దేశంలోనైనా ప్రభుత్వ మార్పు ప్రజాస్వామ్య మార్గంలోనే జరగాలి. హింసాత్మక తిరుగుబాట్లు, అస్థిరత సృష్టించే ప్రయత్నాలు దీర్ఘకాలిక నష్టాలకు దారితీస్తాయి. స్థిరమైన వ్యవస్థలు, బలమైన సంస్థలు ఉన్న దేశంలో అభివృద్ధి సాధ్యం అవుతుంది. అబద్ధాల ప్రచారం, చిన్న విషయాలను పెద్దవిగా చూపే ప్రయత్నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాలు, రాజకీయ ప్రచారాలు ద్వారా వచ్చే సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించాలి. దేశ స్థిరత్వం, సామాజిక సామరస్యం కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.పొరుగు దేశాల అనుభవాలు స్థిరత్వం లేకపోవడం వల్ల వచ్చే నష్టాలను స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లో ఉన్న సంస్థాగత బలాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు దేశ ప్రయోజనాలకు విరుద్ధం. ప్రజలు వాస్తవాలను గుర్తించి, అస్థిరత సృష్టించే వాదనల నుంచి దూరంగా ఉండటం అవసరం.

## తహసీల్దార్ కార్యాలయ , ఫైర్ స్టేషన్ ప్రారంబోత్సవంకు ఏర్పాట్లు చేయండి

**జయశంకర్ భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రం, తహసీల్దార్ కార్యాలయ భవనాల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు.




# ఎలివేటెడ్ కారిడార్లకు బ్రేక్..



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులకు భూసేకరణ సమస్య అడ్డంకిగా మారింది. సర్కార్ నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలంటే ఇప్పటికే నిర్మాణ పనులు వేగం పుంజుకోవాల్సి ఉండగా.. డిఫెన్స్, ప్రైవేటు భూములు పూర్తిస్థాయిలో హెచ్ఎండీఏకు అందకపోవడంతో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు.సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎన్‌హెచ్-44లోని డెయిరీఫాం వైపు 5.40 కిలోమీటర్ల మేర ఒక ఎలివేటెడ్ కారిడార్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ వైపు 18.5 కిలోమీటర్ల మేర మరో కారిడార్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఉత్తర తెలంగాణ వైపు వెళ్లే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని కుదించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం. అయితే రెండు కారిడార్లకూ రక్షణశాఖతో పాటు ప్రైవేటు భూములు అవసరం కావడంతో భూసేకరణ, అప్పగింత ప్రక్రియ కీలకంగా మారింది.ప్యారడైజ్?ఎన్‌హెచ్-44 డెయిరీఫాం కారిడార్ మొత్తం 5.40 కిలోమీటర్లలో 3.20 కిలోమీటర్ల మేర రక్షణశాఖ భూములపై నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో సుమారు రెండు కిలోమీటర్ల మేర భూమిని రక్షణశాఖ హెచ్ఎండీఏకు అప్పగించింది. దీంతో ఆ ప్రాంతంలో పనులు క్రమంగా వేగం పుంజుకుంటున్నాయి. ఇంకా సుమారు ఒక కిలోమీటర్ పరిధిలో రక్షణ భూముల అప్పగింత పూర్తి కావాల్సి ఉంది. ఈ కారిడార్‌లో మరో 1.6 కిలోమీటర్ల పరిధిలో ప్రైవేటు భూములు అవసరం ఉంది. భూముల సమీకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ అవార్డు పాస్ చేయాల్సిన ప్రక్రియ మిగిలి ఉంది. మరోవైపు రక్షణశాఖ భూముల్లో రక్షణ గోడల నిర్మాణం చేపడుతున్నారు. దీంతో కారిడార్ పనులు దశలవారీగా ముందుకు సాగుతున్నాయి.ప్యారడైజ్ శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ విషయంలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. మొత్తం 18.5 కిలోమీటర్ల ప్రాజెక్టులో 9.813 కిలోమీటర్ల మేర రక్షణశాఖ భూములు అవసరం. ఇందులో సుమారు 7.5 కిలోమీటర్ల భూమికి క్లియరెన్స్ లభించింది. మిగిలిన భూముల విషయంలో ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కారిడార్‌లో ప్రైవేటు భూముల సేకరణ కూడా నెమ్మదిగా సాగుతోంది. మొత్తం 8.327 కిలోమీటర్ల పరిధిలో వివిధ ప్రాంతాల్లో ప్రైవేటు భూములు అవసరం ఉండగా.. ఇప్పటివరకు సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ పూర్తయింది. దీంతో ఈ మార్గంలో నిర్మాణ పనులు ఇంకా ప్రాథమిక దశను దాటలేదు. భూములు పూర్తిస్థాయిలో అందకపోవడమే ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు.రెండు ఎలివేటెడ్ కారిడార్లకు కలిపి మొత్తం 165.587 ఎకరాల రక్షణశాఖ భూములు అవసరమవుతు న్నాయి. ఇందులో ఇప్పటివరకు 91.790 ఎకరాలు హెచ్ఎండీఏకు అప్పగించారు. ఇంకా 73.797 ఎకరాల భూమి అప్పగించాల్సి ఉంది. కీలకమైన భూసేకరణ ప్రక్రియ పూర్తికాకపోవడం వల్ల ప్రాజెక్టుల నిర్మాణ వేగంపై ప్రభావం పడుతోంది

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,